The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions.

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదాబాదు, (దక్కన్.)

సం॥చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn.) MONDAY 2-4-1934

ఒక వారము తరువాత ప్రాత ప్రతిక కోరిన యెడల వెలకు పదిమిలి లేక్క.

సంపుటము ౧౮ } శా.శ.౧౮౫౫ శ్రీభావనామసం॥ చైత్ర బ॥ ౩ సోమవారము ౨౯-౬-౧౩౪౩ఫ { సంచిక ౨౮

మామిళ్లపల్లి శాసనము మొదటిది

ఆమరాబాద తాలూకాలోని మామిళ్లపల్లి శాసనములు మూడింటిలో మొదటిదగు సంస్కృత శాసనమును నా పరిశోధనా కాలములోనే శ్రీమాన్ శేషాద్రి రమణకవులకు పంపియుంటిని. వారు ఆశాసము ఓరుగంటి కాకతీయులచరిత్రకు ఆధారముగ నుండె అంశములను కూర్చుచుండిరి ఆంధ్రపత్రిక ఉగాదిసంచికలో ఆవ్యాసము నంపూర్తిగ ప్రకటించిరి,

నేను ఆశాసన కర్తలయొక్క సంపూర్ణ తొంకము ను గోలకొండపత్రిక సంపుటము ౧౮, సంచిక (౩౩) తా ౭౯ ము ౧౩౪౨ శ్రావణబ॥ ౧౪ శనివారము తా॥ ౨౫ మేహారు న్ల ౧౩౪౨ సనచలో ప్రకటించి ఉండుటయుగు సంస్కృత శాసనము లోనివి. ఇందు గొన్ని యాంశములు మిగులుటచే ఆంధ్రులకు మిక్కిలి వెల్లడించు చున్నాను.

భీమగోకర్ణులు ప్రథమమున మరహార పురహారులవలె మిత్రభావమున మెలగుచు రాజ్యమునందలి ప్రజలను మన్నించి రి. శాసనశ్లోకం ౩౦॥౨౫॥ "ఏకో త్రికం మాన్య తెలో కాజ్ఞా యథాపూర్వమి రక్ష్యతా" మరియు వీరు స్థిరమైత్రమునందుభోదరహితులని అనేకనిదర్శనములు ఉన్నవి. కందూరురాజధాని గాజెసికొని తూర్పు త్రైలింగ భూభాగము నందు రాజ్యము నేలిరి. ఈ మామిళ్లపల్లి అగ్రహారము నందలి నృసింహస్వామికి, గోకర్ణ విళంబి సంవత్సర కార్తిక శుద్ధ ద్వాదశినాడు తుమ్మలి గ్రామమునందు భీమునకు చెందిన యొక్క భూమియు , మండిగంటి గ్రామమునందు గోకర్ణుని చెందిన యొక్క భూమియు ఇష్టమైన రెండు చిన్న క్షేత్రములను కొలిచి, దాని నాము లుంచి ఆచంద్రతారకము గా వెలసి మాపయుండ దాన ము ఇచ్చినటుల వ్రాయబడినది అశ్లోకములివి:—

శ్లో॥ విళంబికార్తికేమాసి విశుద్ధే ద్వాదశీతిథౌ
కల్యాణాచల్యాంభీ మస్తుమ్మలిగ్రామగోచరాం
మండిగంటి గ్రామభాగం గోకర్ణః సువిశీర్ణతః
చూర్ణః గహోరిసన్నిహారి ప్రీతయేదదౌ
అనంగళీ ప్రదానీయం స్వీయమా చంద్రతారకం॥

విమర్శనము

ప్రస్తుతము ఈ మామిళ్లపల్లి శ్రీకైలాసాగ్రము నైజాంమహబూబునగరం జిల్లా అమరాబాదు తాలూకాలోనున్నది. తర్వాత మీపము న చేతుమ్మెన లేకతుమ్మెదయను గ్రామం ఆబాదీ నాయున్నది. మండిగ ల్లుగ్రామము మారము నేపాడు సడియున్నది,

శాసనములో ఆక కన్నక తేనుకాని ఏ భీమగోకర్ణులు ఓరుగంటి రుద్రదేవుని సమకాలికులు అనగా శా. శక ౧౦౮౦ ప్రాంతము వారని పేరు నిదర్శనములున్నవి.

పూర్వోక్త శాసనములవు జలియగోడువారు నా వ్యాసమును గోలకొండపత్రిక సంపుటము (౧) సంచిక (౩౩) లో పూర్వ శాసనము అనుదానిని చూడుము......

మిగత రెండుశాసనములున్ను మరియు లింగాల శాసనమును మరల ప్రకటింపబడును. ఇట్లు

పస్సుల భిరిత్మ్యాలు జంకలపల్లి
శా. శ ౧౮౫౫ చైత్ర శు॥ ౩ గురువారము

—

భగ్నహృదయుడు

కథకుడు—సారథి కె. వి. డబ్ల్యు. డి. సకేతనగర్

మూడుగంటలవేళ నాదేవళములో మందమారుతములు వలన నిదురపోయితిని. ఆదేవాలయ సౌందర్యమును తిలకింప స్వామివారి మంగళోత్సవమున కొచ్చినింద కొంతరియు యువకులు మూడుపాటలను పుంఖానుపుంఖముగా పాడుచుండిరి. నాతో వెలయాలు గూడిన జనములో కొందరు గుసగుసలాడుచుండిరి, కొందరు వేశ్యానర్తనలందును, కొందరు దుకాణములయందును, కొందరు ఆటపాటలందును, మరికొందరు భజనలందును, మరికొందరు కన్నుల పండుగగా దృశ్యములను వినోదించుచు నటునిటు తిరుగుచు విలాసముగా తమ ఆనందములో కాలము యెట్లు గడచుచున్నదో కూడ తెలియక ఆదర్శముగనందనుభవించుచుండిరి. ఒకచో భిక్షుక సమూహము స్వామిదర్శనముకొరకై వేచిచూచుచు స్వాగతమిచ్చు సిద్ధముగానున్న మృత్పు చిప్పలవలె తమ భిక్షాపాత్రముల ధర్మాత్ముల కొరకై కనుపరచుచు ప్రజలవైపు యిరువైపుల బారులు దీర్చియుండిరి. ఒకచో ప్రియాన్వేషణ చేయు స్త్రీపురుషులు వేరొకచో తీర్థయాత్రికులు మరియొకచోట ప్రక్రతా తిలకములు. ఒకచో నాటపాటలలోనున్న స్త్రీలను వివిధముగా నాతోనెలయింతయు అచ్చటచ్చట వేయబడిన దుకాణములయొక్కయు జనులు ధరించిన భగ్నవస్త్రములయొక్కయు తెలుపు నలుపు స్త్రీల నల్లనైన తలలతో అతిరంజిత దృశ్యముగానుండెను.

ఆ మహోత్సవమునకు దేవతలు వెనుక సంతసమును తెల్పుచుండిరో యనునట్లు కొద్దిగ నొకజల్లు పుష్పవర్షమువలె కురిసిపోయెను. అక్కడనున్న సొగసుచెట్టుక్రింద చైతన్యముతో సేయుచున్న కొందరు పుణ్యాంగనలనుండి యిద్దరు పిల్లలు వెలువడి అచ్చటనున్న యిసుకచే బొమ్మరిండ్లు కట్టుకొని ఆనందమనుభవించుచుండిరి. అనుంగులు వారి తల్లిదండ్రులనేగాక ఇతరస్త్రీలనుకూడ తన్మయులగునట్లు చేయుచుండిరి. వారిటుల ప్రపంచమును మరచి యానందించుచు బాహ్యజ్ఞానశూన్యులై మనస్సునిల్పి యానందించు మహాత్ముల జ్ఞప్తికి తెచ్చుచుండిరి. అచిరుతలజూచిన ప్రతిస్త్రీయు నొక్కసారియైన వారి చెక్కిలి ముద్దాడిపోజాలకుండెడిది.

అట్టితరి నేమూలనుండియో నొక చామనఛాయ కుఱ్ఱవాడు అగ్రహామును భగ్నపరచి కిలకిల నవ్వుచు తన తల్లిం జేరెను. అంతనాబాలుడు బాలికయు చిన్నవానిపై కసిదీర్చుకొనుటకై వెడల వారితల్లులు వారించి చేరదీసికొనిరి. ఆ స్త్రీలలో నొకతె ,,చూచితివా వదినా! పిల్లవాని గడుసుదనము'' అన నామె ,,మీయన్నగారి బాలిక నన్నేమనెదవనుకొనుచు పరియాచకములాడుచుండె వారి భర్తలురా గృహోన్ముఖులైరి.

(2)

పాఠకులారా, ఆ బాలబాలికల నామధేయములు మోహనరావు, సుశీల, వారి తలిదండ్రులవలె వారును చిన్నతనమునుండి స్నేహముగలిగి రక్తస్పర్శగల మేనత్త మేనమామ పిల్లలుగూడ మరపించుచు నొకరినొకరు దినుచు నొక మంచమున శయనించుచు స్వేచ్ఛాధీనులై చూచువారలకు రామలక్ష్మణులవలె రూప గుణ వయో విద్యాదుల నొకరొకరు తీసిపోక పున్నమచంద్రునివలె దినదినాభివృద్ధి గాంచుచుండిరి. ఆహా! యిదంతయు వారి తలిదండ్రుల స్నేహప్రభావమేకదా? ఆహా! స్నేహప్రభావము. తన ఆత్మీయుల మరపించుచు, బంధువుల జూడక, స్నేహితునకై తన సర్వస్వము ధారపోయించును. చివరకు స్నేహితునికొరకై ప్రాణమైన వదలుటకు వెనుదీయనివ్వదు. స్నేహము తలకెక్కనవానికొక పెద్దదౌర్భాగ్యముగా ఉన్మాదపిశాచమావహించి పెరిగి, పెద్దది, పూలుపూచి, కాయలుగాచి చివరకు ప్రేమబీజమునకు వారి హృదయముల స్థాపనమేలేకుండ జేయును. మరి సుశీల, మోహనరావు తలిదండ్రుల స్నేహమటువంటిదనేదరా? పాఠకులారా! కుతూహలపోవుచు కొందరు అడిగినట్లుండును గాన క్షమింపవేడెద.

కొన్ని సంవత్సరములకు మోహనునకొక గ్రామమందలి పాఠశాలలో చదువు పూర్తియయినందున నాతడు కాలేజిలో ప్రవేశించుటకు పట్నముపోయెను. సుశీల వయస్సువచ్చిన పిల్ల కాన అంతవరకే చదువు నాపవలసివచ్చెను.

మోహనుడు పట్నముపోయిన కొలదిదినములకే దైవనిర్ధేశ స్వల్పకారణమున సుశీలామోహనుల తల్లిదండ్రులు వివాదపడిరి. ఆ వివాదము పెరిగి పెద్దదై వారల బద్ధద్వేషులగా మార్చెను. వీరి తల్లిదండ్రులు క్రోధముతోనున్నను కొంతకాలమువరకు మోహనునివద్దనుంచి సుశీలకు పుత్తరములు వచ్చెడివి. కాని కొన్నిరోజులనుంచి యిప్పుడు లేవు. కారణము దుర్భేద్యముగా నున్నది సుశీలకు.

సుశీల హంసనడక లు, విశాలమైన ఫాలము, వరుసకుంభముజోట్టుముగల యామె సుశీలయొక్కయు కుచములు పర్యోధరముచాటుమండి తొంగిచూచుచుండు, నామె జడవానిపై బడుచూ లేచుచూ నిరతగా నాట్యమాడుచు నాగుబాముంటె మండెను. ఆమే లేంగ్గలు గులాబిపుష్పముల ధిక్కరించుచుండెను. సుశీల తల్లిదండ్రులు మోహనుని తల్లిదండ్రులకు వివాహవిషయమై కబురుచేసి యుక్తయుక్తముగా బోయినను యేమో ప్రాణస్నేహితులముగదా యని ప్రబలిలాడిరి. లాభములేక వేరు సంబంధము ఖాయపర్చుకొనిరి. యీసంగతి సుశీలకు తెలిసి ఖిన్నవదనయైయుండెను. ఆ వేదన—ఆచింత—ఆవికారచేష్టలు—ఆ గుండెభారము—ఆవిసుగు—ఆభీకర శబ్దింపతరమా?

కాని తనకు కాబోవు భర్తచామనచాయ కుఱ్ఱవాడనియు, పొట్టిగానుండుననియు తెలిసికొనెను.

(3)

వివాహ మండపము చక్కగా నలంకరించబడెను. వివాహము జరుగుచుండెను. అపథూవరుల చూచినవారందరు మరి పాతకమునకే కట్టినారనియు, కోకిలకు కాకిని కట్టినట్లున్నదనియు, డబ్బుకొరకై మాణిక్యమువంటి పిల్లను దౌర్భాగ్యనకిచ్చినారనియు, తల్లికేల జ్ఞానము లేదు ఆడపిల్ల కష్టసుఖములు తల్లికి తెలిసినట్లు తండ్రికి తెలియవనియు, డబ్బు మహాత్మ్యమనియు ఈవిధముగా లోకులు అనసాగిరి. అనేకవిధముల ప్రజలు తన నూతన భార్యను నిందించుట వినియు నాగృహస్థుడు వినిపించుకొననట్లు నటించెను. కొద్దిరోజుల క్రిందటివరకు కృష్ణార్జునుల మరపించుచు మగవారు, రుక్మిణీ సుభద్రల మరపించుచు నాడువారు చూచువారలకు కన్నులపండుగగానున్న సుశీలా మోహనుల తల్లిదండ్రుల స్నేహలతను మనస్పర్థయను వడగాలిపోకి సర్వనాశనము చేసినది.

ఇప్పుడు వేసంగి శలవులగుటచే మోహనుడు స్వగ్రామమునకు వచ్చెను. రైలు ప్రయాణముచే బడలియున్నందున భోజనానంతరము శయనించెను. మోహనునితల్లి యింతపట్టు వద్దుచున్నను తండ్రి నూతనపుపట్టుపంచె ఆరోజు ప్రొద్దున సుశీలతల్లిదండ్రులు భోజనమునకు పిలువవచ్చినప్పుడు వారిని తిరస్కరించి పంపి తానేగాక యింటియందెవ్వరును నచ్చటికి పోకలరని శాసించి కచ్చేరికిపోయెను. ఇనుమువిరిగిన అతుకగలదుగాని మనసువిరిగిన కలుపదుగదా! ఈయన కచ్చేరికిపోయినతర్వాతనే మన మోహనరావు పట్నంనుంచి వచ్చి భోజనానంతరం శయనించెను. తల్లి సుశీల వివాహవిషయమై యితనికి చెప్పలేదు. చెప్పిన నతడు పోవునని యు తనభర్త మిక్కిలి కోపియగుటచే తండ్రికొడుకు లెక్కచేయక ఏమి జరుగునో యని యు నామె భయము. మోహనుడు కొంతసేపటికి లేచి షికారుపోయెను.

బ్రాహ్మణులు భజంత్రీల వాయించుడనియు, వాపుడనియు వాదించుచుండిరి వచ్చినవారినందరిని కన్యాదాత తగువిధముగా సత్కరించుచుండెను. ఆవివాహ మండపమందున్న భోగము మేళము, సన్నాయి మేళము, బ్యాండు, నగరా, తాషామర్ఫా వాద్యముల శ్రవణసుఖములో మైమరచి ఆడుచుండిరి. కాని యిద్దరుమాత్రమే పెండ్లి పందిరియందు నశ్రుధారలు ప్రవహింప జేయుచుండిరి. ఒకరు వివాహవేదికపైనను ఒకరు పందిరియొక్క చివర ఒక మూలనుండి తన నితరులు గుర్తుపెట్టకుండుటకై మొగముపై కప్పుకొనియుండెను. పందిరిమూలనున్న వ్యక్తి ఒక వ్యక్తిని చూడదలచినను జనులగుంపు అడ్డము. వివాహవేదికపై తంతుపూర్తియై పెద్దలకు నమస్కరించ లేచి రానూతన వధూవరులు.

చూచువారు విస్మయమొంద మెఱుపు మెరసినట్లు, మన్మథుడో యనునట్లు, చంద్రకళలుట్టిపడ, శీఘ్రగమనుడై నావేదికవద్దకు నొకవ్యక్తి వచ్చె. నాతని వెలిగినవారందరు మోహనుడు మోహనుడని రొదచెట్టిరి. ఆవచ్చిన వ్యక్తి ఆపెండ్లి కుమార్తె నుద్దేశించి ,,నేనిప్పుడు నీవుటకు ముందు నేను నీకు కొన్ని విషయములు జప్తిచేయుటకును నిదివ్యమూర్తిని కడసారి కన్నుల కరువుదీర చూచి పోవుటకును వచ్చితిని. మన బాల్యములో రావులయందు నీవు నేనాడుకొనునప్పుడు చూపిన సుందరహాస వదనారవిందమొకపరి చూపి నామనమునానందపరుపవేడెద. ఆసాయం సమయమున పెల్లిన మందమారుతము తోడ పుష్పాదులగొనివచ్చి మనల బహూకరించ తన్మయులగాలేదా? మరచితివా! నాకిని కచే నింతకట్టరాదని సౌళనచేసిన నిజము తెలేదా? మన తల్లిదండ్రుల స్నేహముచూచి మనము భార్యాభర్తలము కాగలమని సంతోషాంబుధి నోలలాడెదమనియు గాలితో మేడలుగట్టలేదా? అంతకాలమెందుకు క్రిందటి సెలవులకు నేవచ్చినప్పుడు వెనులే మావిగున్నక్రింద సోఫాలో మార్ద్వంగా నీవు తనకు కంఠమును మీసేవుచెప్పించుకొని కిలకిలనవ్వి రాధాకృష్ణుల మనలేదా? గుర్తుకలేదా! ఆగోటికిలన్నియు గగన కుసుమము లేగదా? చైత్రమాసమునకు తోట్పడకొనలేదా! కాని పాపిష్టిదైవము విఘాతమునిచ్చి మన మొకవిధముగా తలచిన దైవమొకవిధముగా చేసె. అయ్యో! కాని........జరిగిపోయిన సన్నివేశము కలగా భావించుము. మన పూర్వ ప్రేమమరచిపోయిన్ను నిష్కళంక నాపియుడు వెనుకటి ప్రేమ యాచించక సోదర ప్రేమ యాచించుచున్నాడు అనుచు గద్గద స్వరముచేమూర్ఛపోయెను. కన్నరు చెక్కులపైగార నిర్జీవప్రాయవతియై సుశీలయంత నదేపనిగ రెండుమూడు నిముసములు చూచి ,,యికనిభర్త యెవ్వరో చెప్పుము? ఆ! మరచితిని. నిద్దు ఆరోజు నాదేవాలయములో ఆకృత్స్నపమయమున నైనను మానందములో మునిగియున్న ఆనందభంజకుడు మనగృహభంజకుడు. సుమా! ఈరోజు నాహృదయము భగ్నముచేసి నా ప్రణయజ్యోతినార్పి నా ప్రేమమూర్తిని గైకొన్నవాడు. ఇంక నాకుచదువేల? ఈప్రపంచమేల? వద్దు. సోదరీ! మన్నింపకుము. పోయెద సెలవిమ్ము. ఈజన్మమునందు నాందలాలవు, ఇదయేకడసారి చూపులను చూడకునిదిస్కా ,,ఓ నూతనవరా! నీవు నన్నెరుగవు. నిన్నునేనెరుగుదును. నీవు నాప్రేమైక నిధానమును—నా పెన్నిధిని—నా ప్రాణాధిక్యమును – నామణిని—నాప్రణయ ప్రతిమను గైకొంటివి. సంతోషమే. కాని నామణిని మరిపాతలోమట్టి తాటియాకులబుట్టలో పెట్టి పొగపోయ్యిపైనుండెడి బుట్టలో బెట్టెదవో లేక నామణికి మెరుగుబెట్టించి వారిముతో పొదిగింపజేసి నాహారమునకును నీవక్షస్థలమునకు నామణికిని కీర్తి తెచ్చెదవో! బాధ్యత నిదనుమా సెలవిమ్ము. అధిక ప్రసంగముగావించి మీ హృదయములు నొప్పించినందులకు క్షమించప్రార్థన.'' అని బయలుదేరెను. ఇంతవరకు నాతని వాగ్ధారను గ్రోలుచున్న పెండ్లికుమారె తెలివిగలిగి ఆయాచితముగా—అప్రయత్నముగా—ప్రేమపూర్వకముగా—వికారమనస్కయై—దీనవదనయై ,,యెచ్చటి'' కనెను. అంతనాపోవు భగ్నహృదయుడు ,,నిశ్శబ్దప్రదేశమునకు—అరణ్యమునకు—ప్రకృతివిలాస సముద్రమున స్నానముచేయుటకు—అయ్యని చిలుకపలుకులు వినబడు ప్రదేశమునకు—గండుకోయిల పాటవినుటకు—లేమావిగున్నల దర్శనార్థము—వేణుగానామృతము గ్రోలుటకు నా ప్రణయభంగము తరంగములుగా వ్రాసి నెమిళ్ళకుచెప్ప నాడించుచు శిలయందుతన ధ్వనింమధ్వని మృదంగమువలె ధ్వనింప నేనావిలాసము గాంచుచూ తాళమువేయుటకు—ప్రకృతికాంత దర్శనార్థము—నాజోటి సోదరాన్వేషణకు'' అనుచు వెలువడెను. పోవుచూ నాతడు సుశీల నొకసారిచూచి చిత్రకారుల సొమ్ముకాదుగదా సౌందర్యమునకు వేడినిట్టూర్పులు విడుచుచు నంతర్హితుడాయెను.

* * * * *

సుశీల భర్తగారి పుట్టిన గ్రామమునకు వచ్చెను. అది నైజాంరాజ్యము వారిది. పల్లెనారింటిప్రక్క చిన్నకొలని కొద్దితుప్పలు, చిన్నగుట్టలు, గలవు. వారికి పట్టపెప్పుడు మోహనుని కంఠమువంటి కంఠము కొద్దిదూరములో ప్రణయగీతములు పాడుచున్నట్లు వినవచ్చెడిదనియు బయటచూడ నిర్మానుష్యమనియు అగంభీరాంధకారమున చూడ ప్రణయమూర్తి సాక్షాత్కరించునట్లు నా కొనవమూలలో మినుగురుపురుగులు, నక్షత్రకాంతి, కీచురాలు ధ్వనిమాత్రము వినబడెడిదని సుశీల నాకు జెప్పినట్లు గుర్తు.

జిల్లాల వార్తలు

దూలూరు ప్రజల కష్టములు

(విలేఖరి)

దూలూరు ౨౦—౯—౪౩

ఈ గ్రామం జిల్లా కరీంనగరు తాలూకా జగిత్యాలలో చేరినది. ఈ గ్రామంలో ప్రజలు భావనామసంవత్సరం జయప్రదముగా జరుగగలదని కొండంత ఆశతో యుండిరి. కాని జ్వరం దగ్గుటవలన చాలమంది అవస్థపడుచున్నారు. వరిపైరు యే మాత్రం మంచిగలేదు. గంపసుడి రోగం తగిలి ఖరాబు అగుచున్నది. ఫసల్ అబీ వ ప్రనాసపంట ఫలించకున్న ఫసల్ తాబీకి కర్జా ఫలించునుగదా అనే ఆశ యెక్కువగా యుండెను. కాని యిప్పుడదిలేదు. అందుకు పరితపించుచున్నారు. కొందరు బీదవాండ్లు తిండిలేక తాలివడ్లు పండినతర్వాత పెట్టెదము అని సాహుకారుల తెచ్చుకొని రోజూ ఒకపూట తినుచున్నారు. దినంగడుపుట యిప్పుడే మాకఠినముగా యున్నది. ముందు వడ్లు సాహుకారులకు యిచ్చినవారిమ్లు యేమిపెట్టగలము, మనము యేవిధముగ బ్రతుకగలము అని పరితపించుచున్నారు. ఇందులో జ్వరములు అయెను. యీ గరీబువాండ్లు వైద్యునికి మందుఖరీదు యేవిధముగ యివ్వవలెను. వీండ్లను ఈశ్వరుడు యేవిధముగ రక్షించునో తెలియదు.

యీ గ్రామములో యిప్పచెట్లు ౨ వుండి యిందులో సాహుకారచెట్లు యున్నవి. వీటికి సర్కారువారు గుల్ మోహరు చర్యయి పన్ను వేసి వసూల్ చేయుచున్నారు. సర్కారువారు యిప్పుడు యీ గ్రామంలో యున్నవి లేవని యెవ్వరు పరీక్ష చేయుదురు? తాలూకా హర్రాజులు చేసిరి. హర్రాజుదారులు వచ్చి యిప్పపన్ను వసూలు చేయుచున్నారు. ప్రజలు వారితో మా గ్రామములో యిప్పచెట్లు లేకపోయెను. యిప్పలువున్న గ్రామములు మేపుకొని పన్నుయిత్తురు, మేము యెట్లుయివ్వవలెనని నుడివిరి. ఇతర గ్రామములకుపోయి మేపుకొండి అని జవాబు వచ్చెను. చుట్టుగ్రామములు వాండ్లు వారు యిప్పలకు రానివ్వరు. యిందులో చిన్న పాలుచీకె ల్యాగకు మద్దెలు అఖరు ౧౨ దినములు అయినసరె దానికికూడ పన్ను కట్టి తీరవలెను. ఈ స్థితి సర్కారువారు కనిపెట్టి ముందు సంవత్సరం రైతుల కష్టనివారణ చేయగలరని అశ్వాస్యని ప్రార్థించుచున్నారు.

కొలిపాక

(స్వకీయ విలేఖరి) ౨౯—౯—౪౩

కాలస్థితి

ఆముద పుచేలు నేరుట పూర్తి ఆయినది. ఫలితము మాత్రము కొన్నము మనూచిరాద మిక్కుటము గామున్నది. వారములోజాల క్రింద ఒక డాక్టరుగారు టీకాలు తీయించుకొన్నారు. ఎండలు మెండుగానున్నవి.

జాతర

ఈ గ్రామము మెలుపల ప్రసిద్ధ జైనాలయము కలదు. ప్రతిసంవత్సరము చైత్రపూర్ణిమకు జాతర జరుగును. హైదరాబాదు, సికింద్రాబాదునుండియు, బొంబాయి మున్నగు నగరములనుండియు జైనభక్తులు వచ్చెదరు. సమీపగ్రామప్రజలుకూడ ప్రోగయ్యెదరు. జాతరకై యేర్పాట్లు జరుగుచున్నవి.

చెఱకుగానుగ

జైనదేవాలయ నిర్వాహకులును, సికింద్రాబాదునందలి వర్తకశిఖామణులును, అగు సేటం లక్ష్మిచందుగారీ సంవత్సరము వ్యవసాయశాఖవారి ప్రోత్సాహమున చెఱకుపైరు వేసిరి. బాగుగనే ఫలించినది. బెల్లము తయారుచేయగ సుమారు ౧౫౦ మణుగుల బెల్లము సిద్ధమైనది. వచ్చేసంవత్సరము పంచదార చేయబడును.

సేటుగారు ఉదారహృదయులు. గతసంవత్సరము మహావర్తిరోజున భక్తులకు చెఱకుపాలు త్రాగినన్ని పోసినారు. బెల్లముకూడ పంచిపెట్టినారు. నిత్యముకూడ తోడుపాంట పోవువారు దాహముకొరకై వచ్చి చెఱకుపాలు త్రాగి పోవుచుండిరి.

జనుగామ

(స్వకీయ విలేఖరి) ౧౫—౯—౪౩

ప్లేగు తగ్గుట

వ్యాపించియున్న ప్లేగువ్యాధి బొత్తిగ తగ్గినది. జనులు ప్రవేశము చేయుచున్నారు. మున్సిపలు తీసుకొనిన్లారులు చాలాపైకున్నారు. ఇప్పుడు ఆరోగ్యకరముగా యున్నది.

అకాలమరణములు

౨౬ వ తేదిన ఈతాలూకాలో చేరిన కేశాపురము గ్రామములో ఒక బాలుడు బావిలో నిద్రపోయి జారిపడి మరణించెను.

ఈ నెల ౧౫ వ తేదిన ఇదే తాలూకాలో చేరిన పసురము ౯ జాగీరు గ్రామములో ఒక స్త్రీ నిదురపోయి బావిలోపడి మరణించెను.

గ్రామాధికారుల రిపోర్టుపై జనుగామ సిక్షుమహాసు అమీనుసాహెబ్ గారు పెంబర్తి గ్రామమునకు పోయి పంచనామా చేసి శవదహనమునకై ఆజ్ఞనొసగిరి.

ఆంధ్రపరిశోధక మహామండలి

(హన్మకొండ)

(స్వకీయవిలేఖరి) హన్మకొండ ౨౩—౯—౪౩

గతశుక్రవారము ఆంధ్రపరిశోధక మహామండలి (హన్మకొండ) యొక్క వార్షిక సమావేశము జయప్రదముగ జరిగెను. ఇందు సంఘాధ్యక్షులు ఒడ్డిరాజు రాజేశ్వరరావుగారు, సంఘములోని సభ్యులు మరా శ్రీ కూరు కరదరాజు, ౨౦౦ చ వేంకటరావు, పరచా రంగారావు, సూర్యప్రకాశరావుగారలు కూడ చేరియుండిరి. అనంతరము సంఘమిదివరకొనర్చిన సేవను గూర్చిన నివేదిక ఒకటి చదువబడెను. అట్టి నివేదికవలన సహాయకార్యదర్శి, కార్యదర్శిగారల సంఘమునకై యొనర్చిన సేవ విశదమయ్యెను. ఇట్టి ఆంధ్రపరిశోధక మహామండలి యొక్క నివేదిక కొలదికాలములోనే ప్రకటింపబడుచున్నది.

ఇట్టి మండలియొక్క ముఖ్యోద్దేశ మేమైయుండునో యెల్లరు యెరిగిన విషయమే. మండలి స్థాపింపబడి దాదాపు ఒకసంవత్సరము గావచ్చినది. అప్పటినుండి సంఘమునకు సంబంధించిన సభ్యులందరు మనఃపూర్వకముగ కృషి చేయుచునే యున్నారు. హనుమకొండ, ఓరుగల్లు ప్రాంతములలో నుండు శాసనములు కనిపెట్టబడుచున్నవి. ఆరు, ఏడు, ఎనిమిది అపూర్వశాసనములు అందలి చారిత్రక విషయములను ప్రకటించిరి.

కొన్ని సమయములందు కేవలము సంపూర్ణ శాసనములు లభింపక, శాసనశకలములే గోచరమగుచున్నవి. అట్టి శాసనములలో భానుసముద్రశాసనము, మాధవరెడ్డిపంటశాసనము, మచిలిబజారులోని శాసనములు ప్రశంసనీయములు. అంతియకాక, కాజీపేటలోని రెండు అపూర్వశాసనములు, ఓరుగల్లు దుర్గములోని రెండు శాసనములుకూడ ప్రశంసనీయములు. పైచెప్పబడిన శాసనశకలములను భద్రపరచుటకు ప్రయత్నములు జరిగినవి. కేంద్ర స్థానిక అధికారులచే అట్టిశాసనములను భద్రపరచుట కనుమతి పొందితిమి. ఇక అట్టిశాసన శకలము స్థానిక రాజరాజ నరేంద్ర భాషానిలయములో భద్రపరచుటకు ప్రయత్నించుచున్నారు. అంతియకాక నాటి శిథిలరూపమునున్న విగ్రహములను గూడ భద్రపరచుటకు నిశ్చయింపబడినది. పద్మాక్షి దేవాలయము చెంత నుండు విగ్రహములను భద్రపరచి ఆలయములో పెట్టుటకు ప్రయత్నములు సాగుచున్నవి.

ఇక కొంత తాళపత్ర గ్రంథములగూర్చి విచారింపవలసియున్నది. పదిపంద్రెండు అముద్రిత గ్రంథములింతవరకు లభించినవి. అంతియకాక సుమారు నాలుగువందల నాణెములు సంపాదించబడినవి. అందుకొన్ని కాకతీయులవి, కొన్ని చాళుక్యులవి, మరికొన్ని బహమనీ, మొగలాయి పాదుషాలవి ప్రకటించిన శాసనములేకాక, తదితరశాసనములెన్నియునింకను దృష్టికిరాకున్నవి.

శ్రీ శేషాద్రి రమణకవులు, సంఘమునకు సహాయమొనర్చెదమని, నుడివి, శాసనప్రకటనమందీని ప్రకటించి, అత్యంతోత్సాహముతో సహాయమొనర్చిరి.

నూతన శాసనములను గనిపెట్టుటను తాళపత్ర గ్రంథములు సంపాదించుటకు స్థానిక చరిత్రల సమకూర్చుటకు మండలి సభ్యులు ప్రయాణయాత్రలను సల్పనిద్ధముగా నున్నారు.

ఆలయకాక చరిత్రాభియానులగు కొండపాక కవికయ్యగారు, రాఘవరెడ్డిగారు, కూడ భాషసేవ, దేశసేవ చేయుటకై కార్యనిర్వాహక వర్గములో ప్రవేశించిరి.

ఇట్లు, అచిరకాలములోనే, భగవత్కృపవలన ఈ ఆంధ్రపరిశోధక మహామండలి వృద్ధిచెందగలదని విశ్వాసము గలదు.

రాజరాజనరేంద్రాంధ్ర భాషానిలయము

(స్వవి)

హనుమకొండ, ౨౩—౯—౪౩

ఇంగ్లీషు, తెనుగు, సంస్కృతభాషలు లుండెడివి. నూతనముగ మహారాష్ట్ర గ్రంథములుకూడ నింకేర్పరచబడినవి, ఇట్టిగ్రంథాలయములో, నాటకములు, నవలలు, చరిత్రములు ప్రబంధములు, వైద్యగ్రంథములు, సంచికలు, పురాణములు వివిధములు, తదితరపొత్తములింకనున్నవి. ఇట్టిగ్రంథాలయమునకు, శ్రీ వీరియన్, వీరయ్యగారు, అమితోత్సాహముతో పనిచేయుచుండురు. ఇప్పటికి, సుమారు వందచందాదారులున్నారు. సాయంత్రము నాలుగుగంటలనుండి సుమారెనిమిది గంటలకు తెరవబడియుండును.

గ్రంథాలయమునకు వచ్చుపత్రికల పట్టికను జూపుచున్నాము. ఆంధ్రపత్రిక, గోలకొండపత్రిక, ప్రజామిత్ర, కృష్ణాపత్రిక, భారత ప్రబుద్ధాంధ్ర, గృహలక్ష్మి మొదలగు కొన్ని పత్రికలవచ్చును. ఆంధ్రభూమి దక్కనుకేసరి మొదలుగాగల పత్రికలు తెప్పించిన బాగుగానుండును.

మెదకువార్తలు

(ఒక విలేఖరి)

మెదకు, ౨౬—౯—౧౯౪౩

మెదకు గేమ్సు సంఘముల మనోవైషమ్యముల ఫలితము

మెదకు గేమ్సు సంఘములయందు మనోవైషమ్యములు జనించుటకు కారణము, గోలకొండ పత్రిక ౫౮ వ సంపుటము ౫౮ వ సంచికయందు ప్రకటింపబడి యున్నది. తరువాత జరిగిన సంగతులీ క్రిందివిధముగా తెలియవచ్చుచున్నవి.

మెదకు పి డబ్ల్యు డి క్లబ్బువారు పుట్బాలు మ్యాచ్ ఆడుటకై స్కూలుటీమును ఛాలెంజి (Challengy) పంపియుండిరి. అది స్కూలు హెడ్మాస్టరుగారిచె అంగీకరింపబడినది. పోటీ ౨౫—౯—౪౩ తేదివాడు జరుగవలసి యుండెను. సరిగా ఆరోజు సాయంత్రము ౩—౪౫ గంటలకు శ్రీ హెడ్మాస్టరుగారు పోటీని కాల నిర్ణయము లేకుండ (Until further orders) ఆపుజేసిరనుచు పి డబ్ల్యు డి గేమ్సు సెక్రెటరీగారికి వ్రాసిరి. అదివారికి అలస్యముగా ముట్టియుండెనో ఏమో యీసంగతి తెలియక చాలామంది ఆటగాండ్రు ఆడు

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హైదరాబాదు బ్రాంచి ఎడ్వైజరీబోర్డు మెంబర్లు:—

(1) దివాన్‌బహద్దుర్ ఎస్ అరవముదయ్యంగారు (ఛైర్‌మన్)

(2) ధర్మవీర్ వామన్నాయక్ గారు

(3) దేశముఖు పింగిలి కోదండరామరెడ్డిగారు

(4) దిన. డి. ఇటాలియాగారు

(5) సేఠ్. బలదేవదాస్‌గారు

వడ్డీరేట్ల వివరము

బంగారు నగల హామీపై	అప్పులు	నూటికి	రూ. ౭
గవర్నమెంటు పత్రముల హామీపై	„	„	౬
సరకుల హామీపై	„		౭

బెజవాడ, బొంబాయి, కలకత్తా, మద్రాసు బెంగుళూరుహుండీలు సరసమైన రేట్లకమ్మబడును. ఎగుమతి దిగుమతి హుండీలు అనుకూలమైన రేట్లకు వసూలు చేయబడును.

వివరములకు బ్యాంకికి వ్రాసిన తెలియగలవు.

రావుల సుబ్బారావు
ఏజంటు

యను నల్గురితో గూడిన జట్టు, ప్రథమస్థానమును పొందిరి: ఆ స్థానమును వారికి శ్రీ మహబూబ్ అలీ గారి నగదు బహుమతి యొసంగబడెను. అంతటి వారు అనేకమంది ఆశ్చర్యపడిరి.

క్షేమసమాచారముల కారణము

పోటీ యాటలకు సంబంధించిన అనేకములైన యిట్టివి జరుగుచున్నవి. ఈ విద్యార్థి బృందములతో ప్రస్తుతము అనేక పక్షముల వారు నిల్చుచున్నారు. వారికి స్కూళ్ళలో క్రీడాస్థలములు (Play grounds) లేకపోయినందున ఒకే వారమున అనేక జట్లవారు ఆడుకొనుటకు కష్టమగుచున్నది. ఇంగ్లీషు బడుల వారి క్రీడాస్థలములు వేరేగ నుండుటవల్లనే శ్రీ మహబూబ్ గారు ప్రత్యేకముగా బహుమతి ప్రకటించిరి. ఇది ప్రస్తుత మాసములో జరుగుటకు అనేక పలువురు తలచుచున్నారు.

హైస్కూలు టోర్నమెంటులు

హైస్కూలు వారి టోర్నమెంటు (Internal tournaments) బ్యాడ్మింటన్ కవసతి పోటీ జరిగెను. కవసతి పోటీలో ఏ జట్టు గెలువలేదు, మిడిల్ స్కూలు జట్టువారు గెలిచిరి ప్రథమస్థానము వారికే మిగుల హోరాహోరిగ జరిగెను; శ్రీ మహబూబ్ గారిచే విజయులకు పతకములు బహూకరింపబడినవి.

ఫుట్బాలు పోటీలో రెండవ తరగతి, నాల్గవ తరగతి నిలిచియుండెను. కాని ఫైనల్ పోటీ యింకను జరుగలేదు. ౫-౪-౧౯౩౭ న ఫైనల్ పోటీ జరుగునని తెలియుచున్నది.

మునిసిపాలిటీ దీపములు

పెద్ద పురపాలక సంఘము వారు క్రొత్తగా దీపస్తంభములను తయారు చేయించినారు. వానిని పాతవాటి స్థానమున అమర్చ జేయుదురని అందరు తలంచియుండిరి. కాని బ్రాహ్మణవీధిలో యుండిన ౫, లేక ౬ స్తంభముల నూడదీసిరి. కాని వాటి స్థానమున మరల క్రొత్తవి అమర్చకపోవుట ఆవీధివారికందరికి చాలా అసౌకర్యము కలిగించినది. అసలే సందులు. చీకటికాలమున అంధకారబంధురమై దొంగలకు ప్రోత్సాహకము, కావున పురపాలక సంఘము వారు దీపముల విషయమై తగుశ్రద్ధ వహింపప్రార్థితులు.

పరిశుభ్రత

బ్రాహ్మణవీధికి తూర్పున "సబ్బెలకుంట" యను ఒక కుంట సుమారు (అరు) ఎకరముల విస్తీర్ణము గలది గలదు. అది ఆవీధికి పడమరదిక్కున యున్నది. అది వానకాలమున అప్పుడప్పుడు ఎండాకాలమునను జలపూర్ణమైయుండును. దానిలో దోమలు ఉత్పత్తియగును:

కాని పురపాలక సంఘమునకు చెందిన పాకీవాండ్లు మలమెత్తుకొనివచ్చి అందులో కలుపుచున్నారు. అందువలన దుర్వాసన వ్యాపించి అచ్చటి ప్రక్కల అనేక వందల గజముల వరకు మనుష్యులు తిరుగాడుటకు వీలులేకుండా యున్నది. ఇటుల చేసి కూడా తెలియకుండ యున్నవారి గతి యేమియో యూహింప వలసియున్నది.

ఈవిషయమై సభాయి వారో గారు గారితో ఎన్నిపర్యాయములు మొరపెట్టుకున్నను ఫలితము లేకపోయెను. పట్టణమునకు రాకపోకల కొరకైనను మధ్యనుండు యీ "కుంట" కవలములు మన్నగు ప్రస్ఫుటమై యుండుటకు మారుగ దుర్గంధపూరితమై యుండుట పురపాలక సంఘమునకుగూడ తగినది గాదు. ఇంతటితోనైన సంఘమువారు తగుచర్య గైకొందురు గాక.

శ్రీరామలింగేశ్వర రథోత్సవము

అర్చకవ్యవస్థాపకుల మనస్పర్ధలు

(ఒక విలేఖరి)

జేకొండ; ౧౦ ఆర్డిబెహష్టు:—

శ్రీభావనామ సంవత్సర చైత్రశు॥ ౧ నుండి ౫ వరకు గ్రామమునకు పశ్చిమముగ 1/2 మైలుదూరమందుండు కొండపై శ్రీరామలింగేశ్వర స్వామివారి యుత్సవము జరిగెను. ప్రథమదినమున శుక్రవారము శకటప్రభోత్సవము జరిగినది. ద్వితీయదినము శనివారం చంద్రహాసచరిత్రయను నాటకము గ్రామస్థులైన కమ్మరివారిచే వీథినాటకము గావింపబడెను. తృతీయదినం ఆదివారం వెయిమంది వైష్ణవులకు భోజనములు అగ్నిగుండోత్సవము (పూర్వము దక్షాధ్వరమును వీరభద్రుడు ధ్వంసమొనర్చిన దానికి జ్ఞాపక చిహ్నము) జరిగెను. నాలుగజముల నిడివియు మూడడుగుల లోతుగల గోతినిత్రవ్వించి ఇంధనములనుంచి యగ్ని ప్రజ్వలింపజేసి మంటలారిపోయి నిప్పుకణములు మాత్రమున్న సమయమున వందలకొలది వేయుచీరమానాక్తులు మంగళహారతులు తెల్లని పుష్పములు అగ్నిగుండమునకు ప్రదక్షిణలొనర్చి [illegible] సామాన్యులందరు నడిచిరి. కార్యనిర్వాహకులకు మొన్ని బాధలు కలుగునటులు తెలిసినది (౪) వదినము సోమవారము భద్రసేనవిలాసమను వీథినాటకము జరుగుచుండగ జనులు పొంగుతరపై కెక్కి బాల పరిచి మిక్కిలి జనసముదాయముగ వేలకొలది ప్రజలు కూడిరి. ౫ వదినము మంగళవారము శ్రీవేంకటేశ్వరాలయమునుండి రథము రామలింగేశ్వరాలయమునకు తేబడెను. నాడు ౫ వేలకు మించి జనసమూహము చుట్టుప్రక్కలనుండి వచ్చినది నాడే పర్వదినము కావున పూర్వాచార ప్రకారము మొదటిగాసేవలందు వెలగించుటకు (కేవలము) అర్చకులు మానుకొనిరి రథోత్సవము మాత్రము జరిగెను మిక్కిలి సమాప్తమైనది.

అర్చకునికిని జాతర వ్యవస్థాపకునికిగల మనస్పర్ధలు

పూర్వకాలమునుండి యీ దేవస్థానము శ్రీ మత్ సీతారామ కోటి బ్రహ్మశ్రీగారి ప్రయత్నమువలన జరుగుచున్నది. వీరు ముత్తాతలనుండి అర్చకసంపాదించిరి. వీరు జాతర ఖర్చులకు నియ్యబడిన గ్రామములనుండి ధనము వసూలుచేసెదరు. వీరు మిగుల ప్రజలకును వీరు అర్చకులైన రామలింగయ్యగారితో వాదింపదగు బాధ్యతలను దేవునియొక్క లభించు కానుకల ధనమెల్ల తనపరమొనర్చుటకు నిర్బంధించెను. లోకువగ నెంచుకొనెను కాని గ్రామస్థు లుభయులకు సంధిగావించి దేవుని యొక్క లభించుడబ్బు అర్చకునికే కావున అదికాక యితర కార్యములసాధించి సంపాదించిన ద్రవ్యమునకు శ్రీరామశర్మగారు బాధ్యులని సంధి గావించిరి. జాతర నెమ్మదిగా నెరవేరినది. ఉభయులు ఐకమత్యముగలిగి స్నేహభావమున దేవుని కార్యముల ప్రతిసంవత్సరము నెరవేర్చుచు మిగులయభివృద్ధిగావించుటకు శ్రీరామలింగేశ్వరస్వామి అర్చకునికిని యితరులకును సదాశయముల గలిగి మనాతముని సర్వేశ్వరుని ప్రార్థించెదను.

జాతర

భాల్కి తాలూకాలో చేరిన కోవెలవద్దనుండు బస్వాపురం గ్రామములో ౨౫ ఆర్డిబెహష్టు ౧౩౪౬ ఫ. నుండి ౩౧ ఆర్డిబెహష్టు ౧౩౪౬ ఫ. వరకు జాతర జరుగునుగాన అందరు దయచేయగలరు.

కార్యనిర్వాహకులు
బస్వాపురం.

శ్రీరామనవమి జాతర

(స్వకీయ విలేఖరి)

బూర్గంపాడు ౨౧-౬-౧౯౩౭:—

ఈయేడు భద్రాచల శ్రీరామనవమి జాతరకు నైజాం ప్రభుత్వమువారు అనేక సదుపాయములొనరించిరి. గోదావరినందు యాత్రికులకు వసతులు పాకలు నేర్పరచి శృంగారముగ నలంకరించిరి. ఇసుకలో కాల్లు కాలకుండ నెత్తిమీదకుండ గోదావరివరకు పందిరి వేయించిరి. ఆధికారుల మకాములకు డేరాలు వేయబడినవి, కల్యాణోత్సవమునకు అతిజనాలు అవ్వలు తాలూకాదారుగారు, సివిల్ అసిస్టెంటు సర్జన్‌గారు మున్నగు అధికారులు దయచేసిరి. కల్యాణోత్సవములో అతి జనులేకుండ యాత్రికులకందరికి రామదర్శనము చక్కగా లభించునట్లు యేర్పాటులు గావింపబడెను. ఇట్లింక బూర్గంపాడు భద్రాచలం వాలంటీర్లసేవ శ్లాఘనీయముగ నున్నది. నిజాం గవర్నమెంటు వారు గోదావరియందు స్వయసహాయ ప్రదర్శనము నేర్పాటుచేయుట ప్రత్యేక ప్రాముఖ్యత వహించినది. ఇట్టి సదుపాయముల నన్నిటిని కల్పించిన భాల్వా తహశీలుదారు వారు కడు ప్రశంసనీయులు.

శ్రీ బూర్గుల నరసింగరావుగారి ఆగమనము

(స్వకీయ విలేఖరి)

బూర్గంపాడు ౨౧-౬-౧౯౩౭ —

నైజాం గవర్నమెంటు మాల్గుజారీ కార్యదర్శులగు శ్రీ బూర్గుల నరసింగరావుగారు ౨, ౩ రోజులలో పాల్వంచ తాలూకా కొచ్చుచుండుటచే సంస్థానాధికారులు వారిని యుచితరీతిని సన్మానించుటకు తగు ప్రయత్నములు చేయుచున్నారు. గ్రామములో ప్రత్యేకవిడిది గృహములు, పార్టీలు ఏర్పాటు చేయుచున్నారు వీరు పల్లెలకు ఆకస్మికముగా వచ్చి పరిశీలన చేయుదురని తెలియుచున్నది.

పునరుద్ధరింపబడిన శ్రీ బాలభారతి ఆంధ్రభాషా నిలయము

శంషాబాదు

ఈ నిలయము కొన్ని కారణములచే మూడు సంవత్సరములనుండి పని చేయక నిలిచియుండెను. శ్రీయుత నామసంవత్సర ప్రఖ్య శు ౫ శుక్రవారము సరియగు ౨౩-౧౨-౩౩ తేదీన పునరుద్ధరణ గావింపబడినది ప్రతిదినము ౧౦ మంది సభ్యులు ఆసక్తితో పుస్తకములు పత్రికలు చదువుచున్నారు. ప్రస్తుతము ఆంధ్ర దినపత్రిక, గోలకొండ, రయ్యత్, వైదిక ధర్మ మొదలగు పత్రికలు వచ్చుచున్నవి. ఆంధ్రపత్రిక చందానమునే తెప్పించబడినది. రయ్యత్ కరు శ్రీమాన్ రామచంద్రరావుగారు గోలకొండ పత్రికను కలిగినవారు మన్నైన అనర్ఘను కాయల గోలబంగ్లా నివాసులగు భోగ్గుప్పు నారాయణ గుప్తాగారును నిలయమునకు దానపూర్వకముగా యిచ్చియున్నారు. వినోదిని మాసపత్రిక దర్గా నివాసులగు మాణిక్యగారు పంపుచున్నారు. నిలయముల అభివృద్ధికై సర్వవిధముల ప్రయత్నములు జరుపబడుచున్నవి. ఇంతవరకు రెండుసభలు జరుపబడినవి.

ప్రథమ సభ

మహాశివరాత్రి దివసమున శ్రీమాన్ రామచంద్రరావు పంతులు గారి అధ్యక్షతన జరిగిన సభలో రా॥ గజవాడ వీర మల్లయ్యగుప్తాగారు గ్రంథాలయములవలన గలుగు లాభములను గురించి ఉపన్యసించిరి. శ్రీయుత బూరుగుపల్లి శివప్పశాస్త్రిగారు భూకంపవశ్య వివరములను తెల్పిరి. పిదప భూకంపమువలన నష్టపడిన ప్రజల సానుభూతికై ప్రార్థన సలిపి సభ ముగింపబడినది.

ద్వితీయసభ

సంవత్సరాది దినమున గుంటూరుజిల్లా మాచర్లోపురమునకు బ్ర॥ శ్రీ॥ మునిగొండ వీరభద్రమూర్తి శాస్త్రుల వారిఅధ్యక్షతను రెండవసభ మిగుల జయప్రదముగా జరిగినది. సభకు సుమారు ౧౫౦ మంది పురజనులు ఆసక్తితో వచ్చియుండిరి. నిలయ కార్యదర్శిగారిచే అధ్యక్ష నియామకము గావింపబడి శాస్త్రులవారు అధ్యక్షపీఠమలంకరించి తమ ప్రారంభోపన్యాసము గావించిరి. తరువాత శ్రీయుత త్యాగప్పగారు పంచాంగమును స్వీకరించిరి. పిదప కార్యదర్శిగారు నిలయనివేదికను చదివి నిలయమునకు దానపూర్వకముగా పుస్తకములను పత్రికలను యిచ్చిన మహాశయులకు నిలయము తరఫున కృతజ్ఞత తెల్పిరి. మ. రా. బచ్చు రాజేశ్వరయ్య గుప్తగారు సత్యమును గురించి ఉపన్యసించిరి. శ్రీయుత బూరుగుపల్లి శివప్పశాస్త్రిగారు ఒక వృత్తమును గురించి యుక్తియుక్తముగా ఉపన్యసించిరి. పిదప కార్యదర్శిగారు గ్రంథాలయమువలన గలుగు లాభములను తెల్పిరి. మోహినియా పాఠశాల విద్యార్థియగు బ్రహ్మయ్య ౧౧ సంవత్సరముల బాలుడు విద్యనుగురించి ఉపన్యసించి సభ్యుల సంతోషింపచేసెను. అధ్యక్షుని అంత్యోపన్యాసము ఆయినతరువాత సభముగిసెను.

జాబులు

శ్రీయుత వామనరాయకుగారి ప్రకటన

హైదరాబాదులోని ఆంధ్రపత్రికావిలేఖరి పశ్చాత్తాపమును వెల్లడించుట

సికింద్రాబాదు, మార్చి ౨౮ —

1934 ఫిబ్రవరి 25 వ తేదిని ఆంధ్రపత్రికలో ప్రకటింపబడిన శ్రీ రంగనాథాచార్యులు, గాంధిమహాత్ముని హరిజనోద్యమమును ఖండించుటకు జరుపబడిన సనాతనులసభలో నేను హాజరైతిని అని శ్రీయుత వామనరాయకుగారు తెలిపినందున జరిగిన పొరపాటునకు నేను పశ్చాత్తాపమును వెల్లడించుచున్నాను " అని హైదరాబాదునుండి ఆంధ్రపత్రికా విలేఖరి నేడు తంతివార్తనంపెను (ఆంధ్రపత్రిక)

— —

ఉస్మానియా ట్రెయినింగు కళాశాల

ప్రభుత్వ వార్తాలయము వారిట్లు తెలుపుచున్నారు —

ఉస్మానియా ట్రెయినింగు కళాశాల హైదరాబాదు 1343 ఫ. జూను ౧౫ తేదిన తెరువబడును కళాశాలలో జూను ౧౨ తేదివరకే క్రొత్తవారు చేర్చుకొనబడుచుందురు మెట్రిక్ లేట్లకును, అండర్ గ్రాజుయేట్లకును, గ్రాజుయేట్లకును శిక్షణాకాలము ఒక సంవత్సరము ప్ర సంవత్సరము కొలదిమంది మాత్రమే ప్రైవేటు విద్యార్థులు (కళాశాలలో చదువనివారు) చేర్చుకొనబడుచుందురు విద్యాబోధవిషయములు గాక, ఐచ్ఛిక విషయములు అపేకల్ (?) అనేకములు గలవు అందులో దేశచరిత్రము భూగోళము గణితము సైన్సు, ఉర్దూ పార్సీ చేరియున్నవి ఈ తరగతులకు వ్యాయామముకూడ నేర్పబడును తోటపని నేర్పుటకుకూడ ఏర్పాట్లు చేయబడి యున్నవి కళాశాలకు ఒక వసతిగృహము, అన్ని విధముల ఆటలకును సౌకర్యములుగల ఒక క్రీడారంగమున్ను గలవు వసతిగృహము ప్రదేశమునకు నెల ౧కి రూ ౧౦ లు ట్యూషను రుసుము సంవత్సరమునకు మెట్రిక్యులేట్లకు రూ ౫౦ లు, అండర్ గ్రాజుయేట్లకు రూ ౭౫ లు, గ్రాజుయేట్లకు రూ ౧౦౦ లు

కళాశాలను ప్రారంభించుటకు ఒక నెలకు ముందుగా దరఖాస్తుల పంపుకొనవలెను

—

హైదరాబాదు బజారుధరలు

(కోడూరపు లక్ష్మీనరసయ్య, ఉస్మాన్ గంజి)

29—6—1343

గోధుమలు	బెలాల్యా	పల్లాౌ1కి	1౭- 0-0
బియ్యము:— దొడ్డువి		,,	10- 8-0
,, సానకరాంలు	కొత్తవి	,,	11- 8-0
డిటో	పాతవి	,,	13- 0-0
,, క్రిచిసాంబాదులు	కొత్తవి	,,	12- 0-0
డిటో	పాతవి	,,	15- 0-0
,, రామసాగరాలు	కొత్తవి	,,	10- 4-0
డిటో	పాతవి	,,	11-12-0
,, పిచోడీలు	మొదలు	,,	18- 0-0
డిటో	వరకు	,,	24- 0 0
కందులు	చిన్నవి	,,	8- 0-0
కందిపప్పు	పెద్దది	,,	13- 0-0
	చిన్నది	,,	12- 0-0
పెసలు		,,	8- 4-0
పెసలపప్పు	మొదలు	,,	14- 0-0
	వరకు	,,	14- 8-0
నల్లపెసలు	..	,,	5- 8-0
మినుములు		,,	6-12-0
మినప పప్పు		,,	12- 4-0
ఉలవలు		,,	4- 3-0
జొన్నలు		,,	7- 8-0
శిరిసెనగలు		,	11- 4-0
సిరిసెనగ పప్పు		,,	14- 4-0
పుప్పు		,,	11-12-0
తవుడు		,,	3-12-0
పత్తిగింజలు		,,	5-12-0
అలచందలు	..	,,	6-12-0
అనుములు		,,	5-12-0
బటానాలు		,,	6-4-0
బెల్లము		,,	13-12-0
ఎఱ్ఱచక్కెర	మొదలు	,,	13- 0-0
డిటో	వరకు	,,	14 0 0
వేరుసెనగ గింజలు	చిన్నవి	,,	8- 0-0
ఆముదం		,,	1 -13-0
మిరపకాయలు	మొదలు	,,	42 0-0
	వరకు	,,	45- 0-0
చింతపండు	కొత్తది	,,	6- 0-0
	పాతది	,,	6- 8-0
మెంతులు	మంచివి 10 కచ్చా సేర్లకు		1- 8-0
,,	చెడ్డవి	,,	1- 4-0
అల్లం	12 సేర్లకు		1- 0-0
వేరుశెనగనూనె	శే128 మొ		2- 3-0
	వరకు		2- 8-0
నెయ్యి	శే40కి		35- 0-0
తెల్లగడ్డలు	శే12కి		1- 0-0
ఎఱ్ఱగడ్డలు	పల్లా1కి మొదలు		4- 0-0
	వరకు		5- 0-0

తగ్గింపుచందా

౧ ఖుర్దాదు ౧౩౪౩ ఫ॥ నుండి ౧తీరు ౧౩౪౩ ఫ॥ వరకు, అనగా ఖుర్దాదు నెలలో, క్రొత్తగా చేరు చందాదారులకు సంవత్సరమునకు రు ౬-౦-౦ లకే మాసపత్రిక పంపెదము. మంచి సమయము. ఆలసించినచో తరువాత నిరాశ చెందెదరు

వ్యవస్థాపకుడు

వ్యాసకర్తలకు ప్రార్థన

రాబోవు తీరు నెలలో మా పత్రికయొక్క ౯ వ సంపుటము ప్రారంభమగును. వ్యాసకర్తల యొక్క అభిమానమును సమ్మానించుచు క్రొత్త సంపుటము యొక్క మొదటిసంచికతోగూడ ప్రత్యేకమైన చిన్నసంచిక నొకదానిని అనుబంధముగా దీయ నుద్దేశించినాము. కావున ఇంతవరకున్న మాయెడ అభిమానము చూపిన పండితులు ఇతర వ్యాసకర్తలును నిజాం రాష్ట్ర ప్రాచీన చారిత్రిక రాజకీయ పరిస్థితులకు సంబంధించినట్టి లేక సారస్వతసంబంధమైన తమ అముద్రిత వ్యాసములను పంపించి మాకు [illegible] ప్రోత్సాహమును ఫలింపజేయుదురుగాక. వ్యాసములు ౧౫ ఖుర్దాదులోగా పంపగలరని ప్రార్థన

సంపాదకుడు

గోలకొండ పత్రిక

ప్రభవనామ సం॥ చైత్ర బ॥ ౩

సోమవారము

రాకపోకల సౌకర్యములు

మన రాష్ట్రమందు జిల్లాలలో వివిధగ్రామాదులకు పరస్పరము రాకపోకలు ఉత్తరప్రత్యుత్తరములకు సౌకర్యములు చాలాతక్కువగా యున్నవి. నవీననాగరికతయందు ముందుస్థానమును ఆక్రమించియుండు దేశముల పోటీ నానాటికి ఎక్కువగుచున్న ఈ రోజులలో రాకపోకల సౌకర్యములు కావలసినన్ని లేకపోవుటచే ఆ పోటీ ధాటికి నిలుచుట కష్టమగును. ఇతరదేశములతోను రాజ్యములతోను సంబంధమునుగూర్చి మనము పట్టించుకొనకపోయినను, మనచుట్టునుండు పరిస్థితులు రాష్ట్రములోనుండు పరిస్థితులను మన రాష్ట్రాభివృద్ధికి అటంకములుగా నుండకుండ గలందులకైనను అట్టి రాకపోకల సౌకర్యము లవసరములు. ఈ అవసరమును ప్రజలును ప్రభుత్వమువారునుకూడ గుర్తించియున్నారు. రైల్వేలు, రోడ్లు, టపా వద్యాట్లును, రాకపోకలను సుకరములగునట్లు చేయుచుగాన ప్రభుత్వమువారు వాటి యభివృద్ధికై పనిచేయుచున్నారు. కాని యిప్పటికిని సాధించవలసినది ఎక్కువ మిగిలియున్నది. ౧౩౪౦ ఫసలీ అఖరున పూర్తిచేయబడిన వాటితో కలిసి మొత్తము రోడ్లు ౨౬౧ మైళ్లుండెను. అనగా ప్రతి ౧౫ చదరపుమైళ్ల విస్తీర్ణమునకు ఒక మైలు రోడ్డు అనియర్థము. టపా కార్యాలయములు ప్రతి ౧౦౮ చదరపు మైళ్లకు ఒక్కటి. గ్రామస్థుల అభివృద్ధికి ఈ మాత్రము [illegible] కర్తవ్యము తగినంత కాజాలదు. కాబట్టియే గ్రామస్థులు రోడ్ల సౌకర్యవిషయమునను టపాసౌకర్య విషయమునను కోరుచున్నారు. ప్రధానామాత్యవర్యులు నల్లగొండ జిల్లాకు పోయినప్పుడును వారికి నివేదించబడిన కోరికలలో ఇదియొక ముఖ్యాంశమై యుండెను.

ప్రభుత్వమువారు యిపుడు వైర్లెస్ (నిస్తంత్రి) ద్వారా గ్రామాదులకు మంచి సంబంధము నేర్పరచు విషయమై విశేషముగా ఆలోచించుచున్నారు. ఈ కాలమున వైర్లెస్పై మోజు ఎక్కువగుచున్నది. కలకత్తా రాష్ట్ర ప్రభుత్వమువారు కూడ వైర్లెసుద్వారా గ్రామములకు పరస్పరము సంబంధమునేర్పరచుటకు యత్నించుచున్నారు. ఇటువంటి సౌకర్యముల వల్ల సాధ్యమగు ముఖ్యమైనలాభమేమనగా మార్కెటు అనునది రాష్ట్రమందు చాలామట్టుకు ఏకవిధముగావచ్చును. రైతులు తమ వస్తువులను సాధ్యమైనంత అనుకూలమైన ధరలుగల చోట్లలో అమ్ముకొనుటకు అవకాశము లభించును. ప్రభుత్వమువారు నిర్మాతుకమైన న్యాయమూర్తమైన గ్రంథములకు తావి వీయక ఔదార్యము జూపుచో విజ్ఞానవ్యాప్తికి ఈ సౌకర్యములధికముగా ఉపయోగించును.

స్థానిక వార్తలు

మోటారు కాలుట

మార్చి ౨౭వ తేది ఒక మోటారుబస్సు ఎంటుగడ్డ తీసుకొనిపోవుచుండగా మధ్యాహ్నము ౩గం లకు కారణములో నిప్పుఅంటుకొనెను. ఫైర్ బ్రిగేడువారు తక్షణమే అచ్చటకువెళ్లి మంటలనార్పిరి. నష్టము రూ ౫౦౦ అని తలచబడుచున్నది

ఉద్యోగ విషయములు

మ ఘ వ నిజాం ప్రభుత్వములో ఎకనమిక్ బాటనిస్టు మ అర్ కే ఖిడె గారు తమవుద్యోగమును, తమవద్ద అసిస్టెంటు గు బి యస్ ఖుర్షీద్ గారికి ౧౦ ఏప్రిలువారు అప్పగించుదురని తలచబడుచున్నది

హైకోర్టు వకీలగు రషీదుద్దీనుయొక్క అకస్మికమరణము వలన మ ఘ వ నిజాం ప్రభుత్వమువారు అతనిస్థానమందు అబ్దుల్ అజీజ్ ఖాను గారిని వకీలుగా నియమించిరి

౨౭వ తేది అదివారమునాడు ఔరంగాబాదునకు వెళ్లిన నవాబ్ మెహదీ యార్ జంగ్ బహదరుగారు [illegible] అయనంతరము తిరిగివత్తురని తలచబడుచున్నది

స్మాల్ కాజ్ కోర్టు జడ్జీయగు అబూసయ్యదు మీర్జాగారు శెలవుపైనేగినందున సయ్యద్ మహమూద్ హసన్ గారు వారి స్థానమందు నియమింపబడిరి

రాకపోకలు

గౌ॥ రెసిడెంటుగారు తమ సహాయోద్యోగితో కూడ ౭ ఏప్రిలు శనివారము రాత్రి ౯ గం లకు సికింద్రాబాదుస్టేషను వదలి ౯ ఆదివారము మధ్యాహ్నము ౩-౩౦ గం లకు మదరాసు చేరుదురు. అచటనుండి రాత్రి ౯-౧౫ గం లకు బయలుదేరి ౯ ఏప్రిలు సోమవారము మధ్యాహ్నము ౧-౪౧ గం లకు ఊటకమండ్ అను చేరుదురు.

అచటనుండి బయలుదేరి సికింద్రాబాదున [illegible] చేరునది తర్వాత ప్రకటింపబడును.

సుంకములేని ఉప్పు

పత్రికలవారి ఉపయోగార్థము

మ. ఘ. వ నిజాం ప్రభుత్వ [illegible] తెలుపబడుచున్నది:—

పత్రికలలో [illegible] బడు ఉప్పుపై సుంకము [illegible] మ ఘ వ ప్రభుత్వమువారు [illegible] అంగీకరించినారు

ఏతద పత్రికలలో ఉప్పును ఉపయోగించుకొనదలచువారు [illegible] దరఖాస్తును సమర్పించుకొనవలెను

దరఖాస్తు [illegible]

[illegible]

పారిశ్రామికోపయోగమునకై ఉప్పు నుపయోగించు [illegible] తెలిసికొనియుండుట అవసరము. ఈ నిబంధనలను ధరఖనాటీజ్యపారిశ్రామిక శాఖనుండిపొందవచ్చును

శ్రీ రాజాబహద్దరు వేంకటరామారెడ్డి ఓ. బి. ఇ. కొత్వాలుగారి అస్వస్థత

గత వారముదినములనుండి శ్రీవారి శరీరము అస్వస్థతగానుండెను. మలేరియాజ్వరము వలన బాధితులై యిటీవల కొంత ఆరోగ్యముగానున్నది. ఈ వారముదినములలో శెలవు [illegible] చేయుచుండిరి. ఇటీవల వీరిని పరామర్శించుటకు మన ప్రధానమంత్రిగారగు మహారాజా సర్ కిషన్ ప్రసాదు యమీనుస్సల్తనత్ గారు స్వయముగా వీరి గృహమునకు దయచేసియుండిరి. అధికారులును అధికారులుకాని పెక్కుమంది వీరి యారోగ్యమునుగూర్చి ప్రతిదినము విచారించుచుండిరి. సర్వధర్మ నిర్వహణపరులును, మహోదారులును అగు మహనీయులగు వీరికి సంపూర్ణారోగ్యము త్వరలో కలుగుగాక.

గుఱ్ఱము బుద్ధిచెప్పిన త్రాగుబోతు

అర్ధిబెహెస్ట్ ౨౭వ తేదినాడు సికింద్రాబాద జేమ్సువీధిలో ఒక కల్లుదుకాణము [illegible] శివలింగం అను ఒకహరిజనుడు కల్లుత్రాగుటకై వచ్చియుండెను. అక్కడనే ఒకటాంగాకు గుఱ్ఱము కట్టవేయబడియుండెను. [illegible] శివలింగము త్రాగుచు [illegible] గుఱ్ఱము అతని [illegible] త్రాగుటకై వచ్చియుండిన [illegible] శివలింగం [illegible] సికింద్రాబాదు పటణపోలీసు [illegible] శివలింగం [illegible] ఆసుపత్రికి పంపబడెను. [illegible]

హైద్రాబాదు రాష్ట్రములో కొందరు జాగీరు రైతుల మొఱ

దరఖాస్తు కరీంనగరం కలెక్టరుగారి వద్దకు పంపబడుట

హైద్రాబాదు (దక్కన్)
౨౭ అక్టోబరు

ఈరోజు కరీంనగరం జిల్లాలో ఆసిఫ్ నగర్ తాలూకా లో చేరిన చెన్నూరు, కల్లెపల్లి, ఇర్గమూరు జాగీరు రైతులు తమ కష్టములను విన్నవించు దరఖాస్తు కొక దానిని మా అఫీసుకు పంపించుచు [illegible]

కష్టముల నచ్చజేసి విన్నవించి జాగీరు రైతులు దరఖాస్తు క్రిందివిధముగ సాగించుచున్నారు

"ఇప్పుడు మాకేలే? ఈ జాగీరు గ్రామ స్థితి ప్రభుత్వాధి కారులు ఆదరముతో వినవలసినది. ఇప్పటి పరిస్థితుల వల్లే యుండ వచ్చినచో ఫలితము చాల ప్రమాదముగా నుండగలదు.

ఇక్రింది సంతకములు చేసిన మేము ప్రభుత్వాధికారుల కు ప్రార్థించునది మా జాగీరుకుండునట్లు దయతో చర్యగైకొని ఈ జాగీరు గ్రామముల రైతులు సుఖముగాను, సంతృప్తితోను జీవనము గడుపునట్లు చేయుడని కోరుచున్నాము."

ఈ దరఖాస్తుపై క్రింది ఉత్తరువు గానింపబడినది

సహమాయముగా మహారాజు మొతెమారు సర్కారు ఆలీ ఇలాకా మాల్గుజారి ని [illegible]

[illegible] ౧౬

[illegible] మెకద్దము

మీకో మొకద్దమ ధారా వగైరా యిప్పించు అసిఫ్ నగర్ వగైరా జాగీరులు కరీంనగరము

బనాం [illegible] రామయ్య వగైరా రియాయా వస్తూరు తాలూకా అసిఫ్ నగరు

పై మొకద్దమాలో సహమాయము యిప్పటను ఏమన గా మీ దరఖాస్తు అవ్వల తాలూకు దారు గారివద్దకు పంపబడినది మీరు జిల్లాలో రుజువుకోవచ్చును

సంతకము
మిరజాకబు మద్దదారు మొతెమారు

శ్రీ సత్యనారాయణస్వామి వ్రతములో హరిజన సన్మానము

(ఒక విలేఖరి)

౨౮‒౧౦‒౩౩ వ తేదీనాటి దినము రెడ్డిమల్లస్వామిగారి గృహమందు శ్రీసత్యనారాయణస్వామి వ్రతము జరిగెను తీర్థ ప్రసాదములు స్వీకరించిన తరువాత భోజనము జరిగెను రాత్రి ౧౦ గంటల సమయమున తాళ్ళూరి మల్లయ్యగారిచే సతీసులోచన నాటకము దశవున జరుపబడెను ప్రారంభ సమయమున ముద్రం కంటిరత్న్యగారు తాళ్ళూరి మల్లయ్యగారి దయాగుణ విషయమై ఉపన్యసించెను స్త్రీస్వాతంత్ర్యవిషయమై కొంత ఉపద్యాములు చదివిరి సతీసులోచన నాటకాంతం దశవున ఒక హరిజన బాలుడు రెండు పద్యములు చదివాడు అతిరమ్యముగా పాడినందున వారు అబాలునకు పుష్పహారముతో సన్మానము చేయబడెను

ఒక టీకప్పుకై తగవు

సికింద్రాబాదులోని ఒక టీక్లబ్బులోనికి చాంద్ సాహెబ్ అనునతడు ఒక కప్పుకై అక్కడ మంచినీటికొడిగెను నీటి యిచ్చిన గ్లాసును పగులగొట్టగా ఆక్లబ్బు యజమానికోపము వచ్చి దానికి ఖరీదిమ్మనెను అందుపై చాంద్ నకు కోపమువచ్చి ఆతనిని కొట్టుటకై ఒక కుర్చీనెత్తెను, వివిలగవు తీర్చుటకు వచ్చిన ఖాజాతండ్రికి దెబ్బ తగిలెను బల [illegible] చేయువరిగెను అతడాసుపత్రికి గొంపోబడెను చాంద్ సాహెబు అరెస్టు చేయబడెను

కాలమాన పరిస్థితులు

౩౦ అక్టోబరుతో అంతమగువారము
శీతోష్ణస్థితి

మహబూబునగరు జిల్లాలో కల్వకుర్తి, నల్గొండ జిల్లా దేవరకొండ—ఈ స్థలములో వరుసగా ౧౮౩ అంగుళము ౧౭౫ అంగుళముల వర్షము కురిసెను. రాష్ట్రమునకొంత వరకు [illegible] అంగుళములు. ఎండలు విశేషముగా నెను. [illegible] గా మగాడెను

[illegible]

[illegible] ఇతర జిల్లాలలో [illegible]

కొలిచిపలములలో రామన్న బుత్తుపునకు భూముల పిద్దముచేయు పని ప్రారంభమైనది

వ్యవసాయ సామగ్రి

[illegible] నుండి కరీంనగరము, మహబూబునగరు, నాందేడు, ఉస్మానాబాదు జిల్లాలలో అక్కడక్కడ పశువ్యాధిగలదు

ధాన్యముల ధరలు

ధాన్యముల ధరలు ఈవారములో అంతకంతకు తగ్గుచున్నట్లుండెను రాష్ట్రమునకంతయు సరాసరి టోకుధరలీక్రింది విధముగా నుండెను

గోధుమలు	హాలీ రూ ౧ కి	౧౦౹	శేర్లు
బియ్యము	,,	౮౺	,,
జొన్నలు	,,	౧౭౺	,,

బక్రీదులో బైరాగుల ఉద్రేకము

ఫకీరులు హత్య చేయబడుట

ఒకమసీదులో ఇద్దరుఫకీరులు హత్యచేయబడిరి ఇంకొకచోట ఒక స్త్రీ హత్యచేయబడెను అయోధ్యలో సుమారు మంది మహమ్మదీయులకు గాయములు తగిలెను ఆచోట కలహములు [illegible] దిన ఇంగ్లీషు సైన్యము ఫైజాబాదునుంచి అయోధ్యకు [illegible] సన్న పాజవాలపురా గ్రామములో పశుబలి జరుగునని తెలిసి ఆ జిల్లాడిస్ట్రిక్టు జాగ్రత్తగానుండెను అల్లరి జరుగకుండుటకై సబ్‌డివిజనల్ ఆఫీసరు హిందువులపైని మహమ్మదీయులపైనను ఉత్తరువుల జారీచేసి గోవధ చేయకూడదని గరిరవ వర్షము ప్రకటించెను, కాని ౨౭వ తేదినాడు ౧౯౧౭ సం॥ రపు కలహముల అప్పటి ఒడంబడిక ప్రకారము జిల్లావాలాలోనున్న సహ్వాలాలో ౨౭వ తేదినాడు గోవు లను చంపవచ్చునని మాత్రమనుజుడుచెప్పెను ౨౭వ తేదీ పండుగదినము శాంతముగా గడచిపోయెను కాని ౨౮వ తేదీ ప్రొద్దున పోలీసు కాపలా పెట్టుకొని జబ్బవాగోవులను బలియిచ్చిరి డిప్యూటీ కమిషనరుగూడ వచ్చుటనుండెను కాని పోలీసువారు మసీదుచుట్టునే అయోధ్యనుండి బైరాగిలందరును వచ్చి వధ్యశాలకు చుట్టుముట్టిరి హాజన్ పూర్ వెళ్ళపోయి అక్కడ కొన్ని యిండ్లను చుట్టుముట్టిరి సబ్ డివిజనల్ ఆఫీసువారి పట్టణమునుండి అయోధ్యకై పురలించెను అయోధ్యలో ఇతర బైరాగులు మహమ్మదీయుల ఇండ్లను తగులబెట్టుచుండిరి డిప్యూటీ కలెక్టరు పోలీసు దళముతో వారిని తరిమివేసెను కాని తిరిగి పట్టణమునకు పోయి పురలసమాజమగుచుండిరి తరువాత కొందరు బైరాగుల గుంపొకటి ౨ చిన్న మసీదులపైకి దాడివెడలిరి జిల్లాకలెక్టరుగారు వచ్చి పోలీసు సిబ్బంది కావలెనని పిలిపించెను ఫకీరులు చాలమంది హతులైరి బ్రిటిషు దళము వారువచ్చి సాయం కాలమొచ్చిరి ఆసరపు టుత్తరువుల ఫైజాబాదు అయోధ్యలలో జారిచేయబడెను

బక్రీదు పండుగనాడు వధచేయుటకు పశువు విధులవెంబడి నూరేగించు సందర్భమున హిందువులు చెదిరిపోబడి ఇరుపక్షములవారికి కొట్లాటలు జరిగెను పోలీసువారు వెంటనే అచ్చోటికివచ్చి అల్లరి నాపివేసిరి

బక్రీదు కొట్లాటలు

దోమలగంజి తాలూకునందు గాచివాడా గ్రామమున ఒక మహమ్మదీయుడు ఎనుబోతును బలి చేయుచుండగ హిందువులు కొట్టిరి. అంతట రెండు మతములవారు కొట్లుకొనిరి పోలీసు వచ్చిరట. పబ్లిసిటీ డైరెక్టరు మేజిస్ట్రేటుగూడ వెడలి సుమారు ౫౦ మంది అరెస్టుచేయబడిరి.

గ్రంథ స్వీకారము

శ్రీ భావనామ సంవత్సర గంటల పంచాంగము

ఈకాలమున మనదేశములో కాలమానము విశేషముగా గంటలలో ఉపయోగించుచున్నది గడియలలెక్క ప్రాతదైపోవుచున్నది పండితులు కూడ పంచాంగ విషయమును ప్రాచీనముగనే వ్యవహరించుచున్నను అవి గడియల లెక్కలలోగాక గంటల లెక్కలలో చూపించుచున్నారు కొంత పాశ్చాత్యవిద్యా సంపర్కము వృద్ధియగుచున్న నీకాలములో గంటల లెక్కలలో చూపబడుచున్నవి కొన్ని పాశ్చాత్య విద్యాసంపర్కము వృద్ధియగుచున్న నీకాలములో గంటల లెక్కలలో గుణింపబడిన పంచాంగములకు అవసరమెక్కువయని గ్రహించవలెను అందుకై వ్రాయబడిన బాలగంటల పంచాంగము వెలకు వచ్చుచున్నది ఈ పంచాంగమును "సుందరరావు అండ్ కో, బుక్ సెల్లర్స్ తెనాలి" వారివద్దనుండి పొందవచ్చును

సహకార సంఘములస్థితి

[illegible]

కేంద్ర బ్యాంకులు

[illegible]

వ్యవసాయ సంఘములు

[illegible]

భూమితనఖా బ్యాంకు

[illegible]

కేంద్ర సహకార సంఘము

[illegible]

వ్యవసాయేతర సంఘములు

[illegible]

స్వచ్ఛంధ సేవకులుగావలెను

వైశ్యయువక మహాశయులారా,

కర్నూలుజిల్లా నంద్యాలకు సమీపమునయున్న పవిత్రమైన మహానంది పుణ్యక్షేత్రమున జరుగనున్న వైశ్యమహాసభయందు సేవచేయుటకు స్వచ్ఛందసేవకులు కావలసియున్నారు సేవాదళ దీక్షానియమములకు లోనయి నడచుకొనుటకు సమ్మతించినవారు, సేవాదళమునయందు చేరుటకు దరఖాస్తులను సేవాదళ నాయకులలోనివారగు మ॥ రా॥ శ్రీ భాగ్గరపు వెంకటసుబ్బయ్యశ్రేష్ఠి, మ॥ రా॥ శ్రీ అలువాల తిరుపాలయ్యశ్రేష్ఠిగార్లకు దరఖాస్తు పంపుకొనవలెయునని ప్రార్థన

సేవాదళ దీక్షానియమములు

(౧) ఎట్టికోపకారణము కల్పించినను నేను అహింసావ్రతమును వీడకయుందును.

(౨) సభాప్రతినిధులు, ప్రేక్షకులు మొదలగు వైశ్యమహాశయులకు సేవచేయుటయందు నాకెన్ని కష్టనష్టములు సంభవించినను ఓర్పుతో సహించి సేవచేయుదును

(౩) స్వచ్ఛందసేనాధిపతి ఆజ్ఞలను శిరసావహించి నడచుకొనుటకు హృదయ పూర్వకముగా సమ్మతించుచున్నాడను

ఇట్లు
రాజా పెద్ద సుబ్బరాయుడు శ్రేష్ఠి
కార్యదర్శి

౧౭వ ఆర్యవైశ్యమహాజనసభ

వ్యాయామ ప్రదర్శనములు

భవనామసంవత్సర నిజవైశాఖమాసంబున కర్నూలు జిల్లా నంద్యాలకు సమీపముననున్న పవిత్రమైన మహానంది పుణ్యక్షేత్రమున జరుగబోవు ౧౭ వ ఆర్యవైశ్య మహాజనసభతో పాటి జరుగు వ్యాయామప్రదర్శనము లివి —

ప్రతి ఆయిటమునుగురించి అనుసరింపవలసిన విధానములు, ప్రదర్శకులలోని తారతమ్యములు మున్నగుసంగతులు అప్పటికప్పుడు విమర్శకులు (జడ్జీలు) తీర్మానించవలసియుండును, వారి తీర్మానమున కెమకుండెను దాని ననుసరించి బహుమతులు పంచిపెట్టబడునుగును విమర్శకులను అధ్యక్షుడును, ఆహ్వాన సంఘాధ్యక్షుడును జనరలు కార్యదర్శియు చేరి, ఆలోచించి నిర్ణయింతురు ఈక్రింది పోటీలు జరుగును ప్రతిపోటీలోను మొదటివారికిని రెండవవారికిని, పతకములు బహుమతిగా చేర్పరచబడునును. మూడవవారికి యివ్వదగిన బహుమతి ఆహ్వానసంఘపు కార్యనిర్వాహక వర్గమువారు నియమింతురు

ఈక్రింది పోటీపరీక్షలు జరుగును — 1 దండెములు, 2, బస్కీలు 3, కర్రలా రెండుచేతులతో త్రిప్పడము, 4 కర్రలా ఒంటిచేతితో త్రిప్పడము 5 కర్రసాము, 6 కత్తిసాము 7, యోగాసనములు, 8, సూర్యనమస్కారములు, 9 కుస్తీ, 10, ఈత.

ఈ అయిటములలో వ్యాయామసంఘములు సంఘముచేరిట పాల్గొనవచ్చును ఆట్టి సంఘములలో మిక్కిలి మని చోచిన సంఘమునకు షీల్డుగుర్తు బహుమతి యేర్పరచబడును. ప్రతిసంఘమును ముగ్గురు ప్రతినిధులను పంపవలెను ప్రతినిధుల పేర్లు ఆహ్వానసంఘమువారికి, మహాసభ ప్రారంభమగు దినమునకు ముందుగా వ్రాతమూలకముగా తెలుపుకోనవలయును

ఈసభకు అధ్యక్షులు, కొత్త అచ్చయ్యశ్రేష్ఠి, బి ఏ బి ఎల్, (ఛైర్మెన్ మున్సిపల్ కౌన్సిల్) కర్నూల్ ఉపాధ్యక్షులు:— శెట్టిఅక్కయ్య సుబ్రహ్మణ్యముశ్రేష్ఠి, (ప్రెసిడెంటు తాలూకాబోర్డు) నంద్యాల యేలూరు వెంకటశేషయ్యశ్రేష్ఠి, (బ్యాంకర్) కర్నూల్ మాఘం పెద్దసుబ్బయ్యశ్రేష్ఠి, [బ్యాంకర్] నంద్యాల, మేడం గురుమూర్తిశ్రేష్ఠి మునిసిపల్ [కౌన్సిలర్] నంద్యాల

నంద్యాల
౨౧—౩—౩౮

ఇట్లు,
రాజా పెద్దసుబ్బరాయుడు శ్రేష్ఠి
కార్యదర్శి

ఆంధ్ర మహాసభ

ఏకవింశతి వర్ధంత్యుత్సవము!!!

శ్రీ లోకకల్యాణకారకుడగు పరమేశ్వరుని యనుగ్రహమునవలన ఆంధ్ర మహాసభకు ౨౦ సంవత్సరములు పూర్తిగనిండి ౨౧ సంవత్సరము యుక్తవయస్సు (Coming of age) వచ్చినది. గతించె సంవత్సరమునుండి నేటివరకు ఆంధ్రులు సర్వతోముఖముగ ప్రజోద్యమము లెట్టివి జయప్రదముగ నిర్వహించుచున్నారు. భూతకాల ధర్మప్రారంభములో ఆంధ్ర మహాసభకు వర్ధంత్యుత్సవము చేయుటకు సంకల్పము గలిగినది ప్రథమాంధ్ర మహాసభ బాపట్లలో జరిగినది గావున యీ వర్ధంత్యుత్సవమును యీ చల్లని ప్రదేశములోనే వసంతఋతువు దాటకుండ జరుపబడును వర్ధంత్యుత్సవమునకు ఆంధ్రులలో మహోన్నతపదవి నలంకరించిన శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారుస్వయముగా ప్రార్థింపబూనినారము ఆంధ్ర మహాసభా సాధారణ సమావేశమునకు శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు అధ్యక్షులుగా కోరబడెదరు

వాటితోపాటు గ్రంథాలయసభ ఆంధ్ర విద్యామహాసభ, ఆర్థిక (వ్యవసాయిక వాణిజ్య పారిశ్రామిక) సభ, ఆంధ్ర ఇంజనీర్లసభ, గాయక మహాసభ వ్యాయామసభ, పదార్థవిజ్ఞాన రసాయన శాస్త్రసభ మున్నగుసభలు జెన్నిటినో సమావేశపరచి ఆంధ్రప్రముఖులను పండితులనురావించి ఉపన్యాసము లిప్పింపబడును. ప్రతిశాస్త్రములోను ఎంత అభివృద్ధి జరిగినదియు ఆంధ్రరాష్ట్ర మెంతమునుముందుకు నడచుచున్నది వివర్శనలతోడను, వివరములతోడను ఆయాశాస్త్ర పండితుల నుండి అభిప్రాయములకై వ్రాయుచున్నాడను వర్ధంత్యుత్సవానంతరము ఆంధ్రవ్యక్తిత్వ ఫలితములను ప్రకటించుచూ కార్యక్రమము, ఉపన్యాసములు, ప్రత్యేక వ్యాసములు చిత్రపటములతో సహా యుద్గ్రంథముగా ప్రచురింపబడును

సర్ విశ్వేశ్వరయ్యగారు ఆంధ్రులలో చాలగొప్పవాడు చతురతగలిగిన రాజకీయవేత్త సమర్థుడైన ఆర్థికపండితుడు విశేషప్రజ్ఞగలిగిన ఇంజనీరు ప్రధానిమంత్రిత్వము వహించి మైసూరుసంస్థానమును వృద్ధిగాంచెను ప్రపంచ విఖ్యాతిగాంచినవాడు ఇంతవరకు ఆంధ్రరాష్ట్రము వారిని సన్మానించియుండలేదు ఈవర్ధంత్యుత్సవము నడపించెడి యద్భుతము ఆంధ్ర మహాశయులకును కలదు కాబోలు! ఈయుత్సవమునకు వారితోపాటు వివిధరాష్ట్రములలో యున్నతపదవి నలంకరించిన శ్రీయుతులు చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణి, జిడ్డుకృష్ణమూర్తి, మధ్యరాష్ట్రముల హోంమెంబరు ఈమువుగంటి రాఘవేంద్రరావు మంత్రి కె ఎస్ నాయుడు, హైకోర్టుజడ్జీ భవాని శంకరనియోగి రాజాబహద్దర్ కొత్వాల్ వెంకట్రామరెడ్డి తణికెళ్ల వీరభద్రుడు పంతులు మామిడిపాటి హనుమంతరావు పంతులు చింతగుంట వేంకటహనుమంతరావు (లాహూరు) బి, రామచంద్రరావు (కలకత్తా) కోటరాజు పున్నయ్య (కరాచి) కొండ కామేశంపంతులు (డేరాడన్ వంగలి శివరామ్ (లక్నో) మున్నగువారలును, ఆంధ్రరాష్ట్ర నాయకులు పండితులు ఆహ్వానింపబడుదురు ఇట్టి మహోత్సవము ఆంధ్రదేశీయ చరిత్రలో ప్రాముఖ్యమైనదనుట నిశ్చయము గాన ఆంధ్ర మహాశయులు సర్వవిధముల తోడ్పడ ప్రార్థితులు

కాకినాడ
౨౮—౩—౧౯౩౮

సుసర్ల శ్రీరామ నృసింహ
కార్యదర్శి
ఆంధ్ర మహాసభ

తొమ్మిదవ ఆంధ్ర దేశ

కళావంతుల సంస్కరణసభ

బందరు

ఆహ్వాన సంఘాధ్యక్షుని ఉపన్యాసము

౨౦—౩—౧౯౩౮ వతేదినాడు బందరులో జరిగిన ౯ వ ఆంధ్రదేశ కళావంతులసంస్కరణ సభలో ఆహ్వానసంఘాధ్యక్షులగు భీమవరపు దుర్గాప్రసాదరావుగారు ఉపన్యసించుము నిట్లు చెప్పిరి —

ఈసభల ఆవశ్యకత గురించి యభిప్రాయభేదము లుండవచ్చును కాని ఈసభలవలన సుప్రయోగమున్నదని ఏకగ్రీవముగా అందరును ఒప్పుకొనెదరు ఈ సభల, మనము ఎంతవరకు సంఘసంస్కరణకు కృషిసల్పితిమి, ఎంతవరకు మనసాధనములు ఫలించినవి, అనిసింహావలోకనముచేసుకొనుటకును, ఇకముందు ఏసాధనములను మన మవలంభింపవలసినదియు ఆలోచించుకొనుటకును నాయపడుచున్నవి మనలో సోదర సోదరీ భావము పెంపొందింప జేయుటకు కూడ తోడ్పడుచున్నది

కడచిన పది సంవత్సరములనుండి మన సంఘములో పూర్ణసంస్కరణ కలుగకపోయినను, కలిగినమార్పుకు మనమెంతయు సంతసించవలసియున్నది నిరుత్సాహపడ నవసరములేదు ఇక ముందు మనముచేయవలసిన కర్తవ్యమునుగురించి కొంచెముసూచించి, కారకభారమంతయు మహాసభవారికి విడిచెదను.

పత్రికల ఉపయోగముల గురించి నేనుమీకు వివరముగా చెప్పనవసరములేదు. రెండు సంవత్సరముల పాటు మా సంఘముతరఫున నడుపబడిన హిందూ సంస్కారిణి ప్రస్తుతము నిలిపివేయబడుట మీ అందరకు తెలిసినవిషయమే. సంఘముయొక్క ఆదరణలేక పత్రిక ప్రచురించుటకు వీలులేకపోవుట కష్టమువిచారకరము పత్రికయున్న సంఘోన్నతికి సక్కిలితోడ్పడును, కాబట్టి నమునతరఫున ఒకపక్షపత్రికను ప్రచురించుటకు తగుఏర్పాటులను అతిశీఘ్రములో చేయుటకు నేను ఈసభవారినికోరుచున్నాను.

అదియునుగాక, మహాసభతరపున కొంతప్రచారము జరుగవలసియున్నది ముఖ్యముగాచిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం, నెల్లూరుజిల్లాలు విసుకబడియున్నట్లు తెలియుచున్నది. ఈ ప్రచారము ఆరంభములో బాగుగజరిగినది కాని ఇటవల వెనుకబడినది కారణము మనలో నుత్సాహముతగ్గుటఒకటి ప్రపంచమునంతయుఆవరించినఆర్థిక పరిస్థితియుగూడ చాలవరకు ప్రతిబంధకములుగనున్నవి అయినను, ఒక్కొకసంవత్సరము, 1, 2 జిల్లాలలో నైనను ప్రచారము జరుపుట అత్యవసరము

మనలో కొందరికి కులనామము మార్పుచేయువిషయములో భేదాభిప్రాయములుండియున్నవి కులనామమునుమార్పుచేయుటయే, కులమునకుకళంకముగానున్న సూపరిపు వృత్తినినాశనముచేసిన, చాలునని వారలలలో నేనొకడను. కులనామముమారినంత మాత్రమున దానిని పట్టుకొనియున్న పడపువృత్తి యనుపిశాచముతొలగిపోదు పడుపువృత్తిపిశాచము వదలిన, కులమునకు గౌరవముగలదు అప్పుడుమార్పునకు అవసరముగపడదు మనశరీర మాలిన్యముపోవలయునన్న, స్నానము చేయవలయును గాని, యితరులకు కనబడకుండ, వానిపైన గొప్పదుస్తులు వేసిన ఏమిప్రయోజనము ఈవిషయములో సోదరీమణులకు ఒక ప్రత్యేకవిన్నపము సోదరీమణులారా! మీబిడ్డలు, పడుపువృత్తియను కళంకముగల ఈకులముపేరుచెప్పుకొనుటకు, పరులు అవమానపరతురని, లజ్జాభయములచె పీడింపబడుచున్నప్పుడు మీకేల జాలికలుగదు మీ శోకముందుంచవేసి. పడుపువృత్తినిమాని, కులము పరువుమార్చుటకు అవకాశమీనుమంతైనను ఇయ్యక, భావితరముకుగల కళంకమునుపరిమార్చగలరు మీబిడ్డలకొరకై మీరు త్యాగము చేయవలెనని నేను వినయపూర్వకముగ వేడుచున్నాను, పడపువృత్తిని రూపుమాపుటకు గాను మదరాసు శాసనసభవారు బ్రోతల్సుఆక్టు నేర్పరిచినారు, 1938 అక్టోబరునుండి ఆయాక్టు బెజవాడ, కాకినాడ, మొదలగుకొన్ని మ్యునిసిపాలిటీలలో అమలులోనికి గవర్నమెంటువారు ఒకశాసనమువలన కావించినారు, అక్టుక్రింద కేసులు జరిపించుటకు ఆయా మ్యునిసిపాలిటీలలో విజిలెన్సు కమిటీలను ఏర్పరచి, ఆచట్టమును పోలీసువారు సరిగాఅమలు జరుపుచున్నదియు, లేనిదియు కనిపెట్టుచుండవలెను ఆవిధమైన కమిటీలు లేనియెడల, ఆచట్టము కాగితములకుగాని మాత్రముగనుండును, తప్పుటంప్లలోనుండి తప్పించుకొనిన బాలికలను రక్షించు గృహాలయములు (Rescue homes) లేనియెడల ఈచట్టము నిష్ప్రయోజనము, కాబట్టి ప్రతిజిల్లాలో ఒకటైనను తగుప్రదేశమునఏర్పాటుచేయుమని గవర్నమెంటువారినికోరవలెను మనము కూడ తగుప్రయత్నముచేసి ఒకశరణాలయమును ఆంధ్రదేశములో నెలకొల్పవలయును అది చాల ముఖ్యము

మన సంఘమునందున్న బీదవిద్యార్థులకు వేతనములనిచ్చి, విద్యావ్యాప్తికి మిక్కిలితోడ్పడుచున్న విద్యాసంఘము పరిశంసనీయము దానిని జయప్రదముగా నడిపించుచున్న కార్యనిర్వాహకవర్గము వారికి మన కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించవలసియున్నది, విరివిగ చందాలనిచ్చి, వి

ద్యావిధి పెంపొందఁ జేయవలసినదని మిమ్ము కోరుచున్నాను, ఎవరలలోచనప్రకారము విద్యార్థులకే గాక చేతిపనులు నేర్పుటకు గాను పారిశ్రామిక పాఠశాలలో నేర్చుకొనువారికి కూడ సహాయము చేసిన మంచిదని నా యభిప్రాయము,

క్రీమునరకములో వివాహసంఘము నొకటి యేర్పడి, వధువులకొరకును, వరులకొరకును వెదకికొనలేక కష్టపడువారికి సాయము చేయుచున్నందులకు వారిని అభినందించవలసి యున్నది, ఆసంఘమును కు విచారించుచు వెనుబోత్సాహము చేయవలయును

సోదరీ సోదరులారా, మనకు ఈ నామముల సమస్య శ్రీమతి ముత్తులక్ష్మిరెడ్డి అమ్మాళుగారివద్ద తీసినది, పని ప్రస్తుతము నిర్మూలనాశనము చేయుటకు ప్రోత్సాహమిచ్చియున్నది, ఇక కావలసినది మన ప్రయత్నము మాత్రమే స్వయంసహాయము, లేనిచో యితరులు మనకు సాయము చేయుదురని కోరుటకవకాశము లేదు, కాబట్టి ఈ కార్యభారమంతయు మీకు వదలుచున్నాను,

అధ్యక్షోపన్యాసము.

తర్వాత అధ్యక్షులగు భాస్కర్ల ఈశ్వరుడుగారు ఉపన్యసించుచు క్రిందివిధముగ బోధించిరి:—

ఈ సంఘముల నందలి దుష్టతను రూపుమాపుటకు ప్రథమమున కృషిచేయనర్చిన కీర్తిశేషులగు రావుబహద్దూర్ కందుకూరి వీరేశలింగం పంతులుగారును, మాననీయులు సర్ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారు వందనీయులు. ఆంధ్రదేశమందు వివిధ ప్రదేశములలో వివిధనామములతో వ్యభిచార మవలంబించువారు గలరు. అందు దేవదాసీలు (భోగమువారు - సానివారు) రాజదాసీలు, నాగవాసులు, కూర్మాపులు, బసివినులు, మురళీలు ముఖ్యులు. భోగము సానివారు మున్నగు తెగల వ్యభిచారమునకుతోడు ఆటపాటల నభ్యసించి ప్రదర్శనములు జరుపుచున్నారు. వీరు తమ వృత్తికి మత కారణములు కొన్ని పేర్కొనుచు దేవవేశ్యల సంతతివారమని చెప్పుకొందురు. దేవవేశ్యలసంతతి వ్యభిచార సంఘములుగ ప్రబలినట్లు చెప్పుటకు గానరాదు వారు (బ్రహ్మ క్షత్రియు)గా ఆయా సంఘములయందు లీనమైనట్లు వీరుగ మనించరు. రాజదాసీల మొదటగడకు కారణము రాజులు తమ అంతఃపురములలో బ్రహ్మచారిణులు సేవకులుగా నుండవలయునని కోరుటచేగాబోలు, వారంచరు వ్యభిచార జీవనమవలంబించి తమ సంతతిని వృద్ధిపఱచుకొని యున్నారు. కొన్ని సంస్థానములలో సంస్కారాభిమానులగు ప్రభువులు వీరికి హితమును బోధించుచుండుట వలన వివాహము లొనర్చుకొనుచు ప్రస్తుతమీ వృత్తిని విసర్జించుచున్నారు. నాగవాసులు, కూర్మాపులు గంజాం విశాఖపట్టణ జిల్లాలయందుగలరు. వీరును దేవదాసీలవలెనే ఆటపాటల నభ్యసించి మేళములు చేయుచుందురు. బసివినులు రాయలసీమయందు గలరు. అంబోతులకు అచ్చువేసి విడుచునటుల యువ్వన స్త్రీలను దేవునకు అర్పింతురు. వీరు వ్యభిచారిణులై విచ్చలవిడిగ సంచరింతురు. ఇప్పుడీపద్ధతి రూపుమాయుచున్నది. మురళీలు నైజాము దేశమందుగలరు. వీరు నిమ్న జాతికి సంబంధించినవారు. పండ్లు, పువ్వులు అమ్ముకొనుచు వ్యభిచారవృత్తి నవలంబించియున్నారు. ఇట్లు ఆంధ్రదేశమందు ప్రబలిన వ్యభిచారిజాతులను సంస్కరించి పునీతులనుగ జేయుటకు పది సంవత్సరములుగ పాటుబడుచున్న ఆంధ్రదేశ కళావంతుల సంఘము వారెంతయు అభినందనీయులు- ఆంధ్రదేశమందే గాక భారతమంతటను ప్రబలిన యీ దురాచారమును అంతరింపజేయుటకు ప్రయత్నములు జేయుచున్న దేశప్రముఖులగు స్త్రీ పురుష నాయకుల కృషికి ఆనందించ వలయును.

సంఘము నందీ పదివత్సరములలో జరిగిన మార్పు అత్యద్భుతము. విద్య ప్రబలుచున్నది. వివాహము లధికముగ జరుగుచున్నవి. గాని నైతికముగ నెంత బోధించినను వినని వారచ్చటచ్చట తమ బాలికలను పడువృత్తికి దింపనెంచుచుండుట యెంతయు సంతాపకరము. నయమున నెంత బోధించినను వినని వారి విషయమున కఠినచర్య నవలంబింప వలయునని యువకులు కుతూహలులగుచున్నారు. ఇది సమంజసమే. బాల్యవివాహములు జరుగకుండుటకై దేశీయులెల్లరు పూనుకొని శారదాచట్టమమలు జరుపుటకు ఎంతో ప్రశంసనీయమగు పనిని చేయుచుండగా బాలికలను వ్యభిచారవృత్తికి పాల్పరచు అధమాధముల విషయమున మిన్నకుండుట కూడనిపని. కాని ప్రస్తుతచట్టము లిందుకు సహాయకారులుగ లేవు. కొన్ని చట్టములున్నను అవి నిరుపయోగములు ప్రభుత్వ మీవిషయమున యుదాసీనము వహించకుండునటుల చూచుచు తగినచట్టముల నొనరించుటకు దేశీయులెల్లరు పూనుకొనవలయును.

కళావంతుల సంఘములు తగినపనిని జేయుచు ఎచ్చటెచ్చట ఎవరెవరు తమ బాలికలను పడువృత్తికి దింప నెంచుచున్నారో, దించినారో వారిపట్టికలను సంపాదించవలయును. వారికితాము బోధించుటయు, యితరులచేత బోధింపించుటయు జరుగుచుండవలయును. ఎంతబోధించినను వినని వారి విషయమున ప్రభుత్వదండనకు పాత్రులను జేయ బూనుకొనవలయును. ఇట్లు అచ్చటచ్చట జేయుచుండినగాని మూఢులకు బుద్ధిరాదు శారదాచట్టమునందు బాల్యవివాహ మొనర్చిన పిమ్మటనే శిక్షార్హులైనటుల వ్యభిచార నిర్మూల చట్టములందుగూడ బాలిక వ్యభిచార మవలంబించిన పిమ్మటనే శిక్షార్హులగుదురు. ఇట్టివిధాన మవలంబించుటకు పూర్వము బాలిక వయస్సు, పోషకులపేర్లు, తగిన సాక్ష్యమును సంపాదించ వలయును లేనియెడల హాస్యాస్పదులగుదురు. శిక్షను పొందుటకంటె శిక్షనుండి తప్పించుకొనుటకై పెక్కునేకములు ప్రస్తుత చట్టములందుండుటయే దీనికి గారణము."

ఈనాముల నెపమున తీసివేయుటలో శ్రీమతి డాక్టరు ముత్తులక్ష్మిగారి కృషిని ప్రశంసించి అధ్యక్షుల వారిట్లు చెప్పిరి.

"వ్యభిచారస్త్రీలు మేళములు చేయుచుండునంతకాలము సంఘమునకు అగౌరవమేగాని కీర్తినున్న. కళను పోషింపవలయుననిచో వివాహితస్త్రీలు హరికథలు, పాటకచ్చేరీలు జేయుచున్నటుల నృత్యవిద్య నభ్యసించి వివాహ మొనర్చుకొనిన అన్ని సంఘములందలి స్త్రీలు మేళములు చేయుచుండిన దేశగౌరవము కాపాడబడును గాని వ్యభిచారులను ప్రోత్సహించు నంతకాలము అగౌరవము తప్పదు."

తరువాత అధ్యక్షుడు కళావంతుల సంఘములను స్థాపించ వలసినదని బోధించి వ్యాప్తి విషయమును నిట్లు చెప్పిరి:

"ఈసంఘమునందలి బాలబాలికలకు పుస్తక విద్యయేగాక శరణాలయములు స్థాపించి చేతిపనులు నేర్పవలయును. చాలమందిబిడ్డలు సంకుచిత వాతావరణమునందు పెరుగుచుండుటవలన వ్యర్థజీవను లగుచున్నారు. ఇట్టివారికి వివాహములగుటకూడ దుర్ఘటమగుచున్నది. గాన ఆశ్రయములు స్థాపించివడకుట, నేయుట, కుట్టుపని, వడ్రంగము, అచ్చుకూర్చుట, కమ్మరము, బంగారుపని, శిల్పము, బొమ్మలు వేయుట, బుట్టలల్లుట మున్నగు జీవితాధారమగు చేతిపనులు గరపుచు విద్యనభ్యసింప జేయవలయును. వీరున్నత విద్యావంతులు గాకపోయినను తమ జీవితమును సుఖతరముగ గడుపుకొందురు స్త్రీల కచ్చటచ్చట శరణాలయములుగలవు. అందు ముఖ్యముగ శ్రీమతి యామినీపూర్ణతిలకమ్మగారిచే స్థాపింపబడిన భారతకన్యా విద్యాలయము మద్రాసునందు జరుగుచున్నది. శ్రీతిలకమ్మగారిచే ఆంధ్రదేశమందు పెక్కుతావుల సంస్కరణ బీజములు వెదజల్లబడినవి. ఆమెరాజకీయాభిప్రాయములతో ఏకీభవించనివారు గూడ ఆమెసాంఘిక సేవను మరువజాలరు. శ్రీమతి డాక్టరు ముత్తులక్ష్మిరెడ్డిగారు దేవదాసీ బాలికలకు విద్యార్థివేతనముల నొసంగుచు ప్రోత్సహించుచున్నారు. బాలురకు త్వరలో చేతిపనులు నేర్పు ఆలయములను నెలకొల్పి విద్యగరపవలయును."

ప్రచారవిషయమునను పత్రిక విషయమును ఆహ్వాన సంఘాధ్యక్షుని సూచనలనే అంగీకరించి అధ్యక్షుడు పేరుమార్పు విషయములో తన భేదాభిప్రాయము నిట్లు తెల్పెను:

"తమప్రవర్తనను సక్రమపరచుకొని పవిత్రజీవితముగడపు సత్యకాలము కొరకు బాధగలదు. నికృష్ట జీవనులను పతితస్త్రీలను బిలుచు అపవిత్రపు నామములతో పిలువబడుటకు పునీతులైనవారు అంగీకరించుటలేదు. కులనామము సంస్కరించుకొనవలయునని బహుజనాభిప్రాయమైయున్నది. కొందరు నాయుడు, తెలగ, బలిజ మున్నగు యితర కులనామములు చెప్పుకొనుచు సంఘమునకు దూరముగనుండువారు చాలమంది గలరు. సంఘమును సంస్కరించుకొనుచునే యితర కులనామములచే పిలుపించు కొనబడుటకు ఆక్షేపణ యుండదు. కొందరు వ్యభిచారిణులు గాంధర్వవిధినో, మఱియొక విధముగానో యితరకుల పురుషులకు సంబంధపడి (బ్రాహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రాదుల యింటిపేర్లు తమబిడ్డలకిడుటయు వారి ఫలానివారు మాతండ్రిగారని బాహాటముగ చెప్పుకొనుచుండినను యితరు లెవరును ఆక్షేపించుచుండుటలేదు. యితరకుల యింటిపేరు ధరించు తమకు సంబంధించినవారు తండ్రులని చెప్పుటకు సాహసించినవారు వారి కులనామముల చెప్పుకొనుటకేల వెనుదీయవలయును? గావున పతితపావనులైన వారందరు (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు, (కాపు, రెడ్డి, బలిజ మున్నగు నామములు) గ మారవలయును ఇట్లు జాతిని సంస్కరించి సంస్కరింపబడిన (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్రజాతు లొకరికొకరు సంబంధ బాంధవ్యములు జరుపుకొనుచు సనాతనధర్మ మవలంబించినవారలై ప్రస్తుత మీజాతులయందుగల సంకుచితను బాపుటకు ఆదర్శకులై దేశ గౌరవమునకు పాత్రులయ్యెదరు. పవిత్రోదర్యములు మననము చేయుచున్నప్పుడు పవిత్రవంతులే యగుదురు గాని పతితులు గాజాలరు. భోగము, సాని, పర్యాయపదమైన కళావంత నామములతో పిలువబడునంతకాలము అపవిత్రత తప్పదు భోగముగ, సాని కులస్థులు ఆ పేర్లను చెప్పుకొనుటకును, ఆనామములచే పిలువబడుటకును లజ్జించుచు చాలవ్యథను బొందుచున్నారు. ఆ బాధను వారినుండి తొలగించవలయును. వ్యభిచార సంబంధము లేనివారు వ్యభిచారుల పేర్లతో పిలువబడుట సమంజసము గాదు గాన పైనుదహరించిన పద్ధతిని అనుసరించి కీర్తిని బడయుదురు గాక.

—

ఆంధ్రులు, ఆంధ్ర దేశము

(పరిశీలనము)

[illegible]

రాజకీయములు

[illegible]

[illegible]

ఆర్కాటు రామస్వామి మొదలియారు గారి సన్మానము

[illegible]

సంస్థానవార్తలు

కొచ్చిను శాసనసభ

[illegible]

దేవాస్ మహారాజుగారి నిరసస్థితి

[illegible]

కపుర్తలరైతుల ఋణసమస్యా పరిష్కారము

[illegible]

కథియవాడ సంస్థానములు

[illegible]

[illegible]

సంస్థానముల ఋణములు

భారత శాసనసభలో చర్చ

[illegible]

కమ్యూనలులో ఇరువురు [illegible]

[illegible]

తిరువాంకూరు మహారాజుగారి ఉదారనిర్ణయము

[illegible]

వింతలు విశేషములు

28 సంవత్సరముల [illegible]

[illegible]

పరలోక సంభాషణలలో సర్ ఆలివరు లాడ్జిగారి నమ్మకము

[illegible]

ఆడ మగజంటబిడ్డలు

4 చేతులు 4 కాళ్లు 4 చెవులు

[illegible]

ఆడ మగజంటమేక

[illegible]

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంథములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్చల విషాదనాటకము	0-12-0
శిశురక్షణ	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
జీడికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
తిప్పన్న చరిత్ర	0-0-6
రఘునాథ	0-1-6
చారుమినారు	[illegible]
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్దారు జంత్రి	[illegible]
కొల్లు కుబాలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

వలయువారు.—

గోలకొండపత్రికాలయము ట్రూపుబజారు

హైదరాబాదు (దక్కన్)

REG No N 45

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, [illegible] K. Balakrishna Redd[illegible]